

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


23వ రోజు మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ 7

కేసులు, వేధింపులు, హత్యలకు మారుపేరు జగన్‌రెడ్డి: మంత్రి నిమ్మల 10

అంబేద్కర్ పేరు తీసి జగన్ పేరు పెడితే నోరు మెదపలేదేం? - మంత్రి డోలా 6




ఆదివాసీ బతుకుల్లో

# అభివృద్ధి వెలుగులు

## అదే తన ధ్యేయమన్న సీఎం చంద్రబాబు

- సమగ్ర ప్రణాళికతో పేదరికం రూపుమాపుతాం
- ఏవి రోజుల్లో డోలీ మోతలు బాధాకరం, పరిస్థితి మారుస్తాం
- గిరిజన విద్యార్థుల కోసం విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు
- గిరిజనుల అభివృద్ధి కోసం ఇకపై చైతన్యం 2.0 కార్యక్రమం
- 2,191 గ్రామాలకు రోడ్ కనెక్టివిటీ కల్పిస్తాం
- రూ.2,373 కోట్లతో ప్రతి గిరిజన కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు
- గత పాలకులు దోచిన ప్రజల సొమ్మును కక్కించి పేదలకే ఖర్చు చేస్తాం
- అరకు కాఫీతో పాటు ఆర్గానిక్ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం
- పాడేరులో మెడికల్ కాలేజిని రూ.500 కోట్లతో పూర్తి చేస్తాం
- లంబసింగిలో స్వాతంత్ర్య సమరయోధుల కోసం మ్యూజియం
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు
- గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం, అడవి తల్లికి చీర సమర్పించిన సీఎం

2 లో

జగన్‌కు

# జగనే శత్రువు!!

- నిట్టనిలువునా కుంగుతున్న వైఎస్సార్ కాంగ్రెస్
- పక్కదారులు వెతుక్కుంటున్న నేతలు, శ్రేణులు
- అయినా.. శవరాజకీయాలవైపే అధినాయకుడు
- చెరపకురా చెడేవు సామెతను తలిపిస్తోన్న వైసీపీ
- చంద్రబాబు సహనమే.. ముసలానికి కారణమా?

ఎదుటివాడికి గోతులు తవ్వేవాడు.. తాను తవ్విన గోతిలో తానే పడతాడన్నది పెద్దలు చెప్పే మాట. అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అథోగతికి తీసుకెళ్లిన జగన్ -తాను తవ్విన గోతుల్లో తానే పడుతున్నాడు. ఐదేళ్లపాటు పగ, ప్రతీకార రాజకీయాలనే అనుసరించిన జగన్.. రాష్ట్రంలో వేళ్లూనుకున్న నైతిక రాజకీయ పాలనను తట్టుకోలేకపోతున్నాడు. కేవలం చంద్రబాబు ప్రతిష్టను మసకబార్చే రాజకీయాలను అనుసరిస్తూ.. తన గోతులు తానే తవ్వుకుంటున్నాడు. జగన్ సహజ రాజకీయ స్వభావాన్ని అర్థం చేసుకున్న జనం -సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా అవమానించారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ ఎవరినైతే అవమానాలకు గురిచేశాడో.. ఆ మహానేత చంద్రబాబును గుండెలకెత్తుకున్నారు. ఈ రెండు పరిణామాలే జగన్‌ను తీవ్ర ఫ్రస్ట్రేషన్‌కు గురిచేశాయి. అధికారంలోకి వస్తే వేటాడతారనుకున్న చంద్రబాబు అత్యంత సహనం ప్రదర్శించడం -కొందరు వైసీపీ నేతల్లో పరివర్తనకు, మరికొందరిలో తీవ్రభయానికి కారణమైంది. జగన్‌ను వదిలి పార్టీ నేతలు మారిపోతున్నారు, పారిపోతున్నారు! సమర్థతతో రాష్ట్రాన్ని గెలిచిన చంద్రబాబు, అత్యంత సహనంతో ప్రత్యర్థులనూ గెలిచారా? ఒంటరవుతున్న జగనే సమాధానం చెప్పాలి!!

5 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన కాదు.. రెడ్ బుక్ పాలన సాగుతోందంటూ అక్కసు వెళ్లగక్కాడు జగన్‌రెడ్డి. ఏపీలో లా అండ్ ఆర్డర్‌ను నాశనం చేస్తున్నారంటూ కూటమి సర్కారుపై జగన్ రంకెలు వేయడం.. దెయ్యాలు వేదాలు వల్లించడం లాంటిదే. కావాలనే భయానక వాతావరణం సృష్టిస్తున్నారని.. ఇదెక్కడి పాలనని జగన్ ఆగ్రహం వ్యక్తం చేయడం.. గతానికి ముసుగువేసే ప్రయత్నమనే చెప్పాలి.

ఉన్నమాట అనగానే
ఉలికిపాటు యేల జగన్?
ప్రజాప్రభుత పాలనపై
నీకెందుకు అంత పగన్!?

రెడ్డుబుక్కు పాలనంటు
ఎందుకంత ఆక్రోశం.!
ఏ బుక్కూ తెరవకున్న
నువ్ బుక్కవుదువు తథ్యం!!

ఇది ఎక్కడ పాలనని
మట్టి బుర్ర మాటలేమి!?
చావుదెబ్బ తిన్నగాని
మళ్లీ.. అడుసు తొక్కనేమి!!

చంద్రబాబు పాలనలో
రాష్ట్రమంత ప్రశాంతం!
ఫ్యానుగాళ్ల ఏలుబడినె...
ఆ.. మారణహోమం!!

-మహాదేవ

గ్రామాల్లో

## పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- పంచాయతీలకు నిర్వహణ నిధులు భారీగా పెంపు
- ఇప్పుడిస్తున్న రూ.100, రూ.250.. రూ.10 వేలు, రూ.25 వేలకు పెంపు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటన

10 లో

రవాణాశాఖలో

## సమూల ప్రక్షాళన

- ఆర్టీసీ బస్సుల్లో త్వరలోనే మహిళలకు ఉచిత ప్రయాణం
- మంత్రి మండిపల్లి వెల్లడి

11 లో

నాణ్యమైన విద్యాబోధనతో..

## ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచాలి



- అన్ని స్కూళ్ళలో తప్పనిసరిగా ఇంటర్ నెట్ సౌకర్యం
- సీఎంతో సహా అందరం మోడల్ పీటీఎం సమావేశాలకు హాజరవుతాం
- గత ప్రభుత్వం వేలకోట్లు వెచ్చిస్తే 2లక్షల మంది విద్యార్థులు ఎలా తగ్గారు?
- బాల్యం నుంచే మహిళలను గౌరవించేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు
- 'సాల్ట్' ప్రాజెక్టుపై పాఠశాల విద్య అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్

4

దుర్మార్గాలను ప్రశ్నిస్తే

## తప్పుడు కేసులతో వేధించారు

మంత్రి నిమ్మలకు వైసీపీ బాధిత కుటుంబాల గోడు

- వివరాలు 9 లో..

50 ఏళ్ల

## అక్షర శిఖరం ఈనాడు

- పాలకులెవరైనా ప్రజాహితమే ధ్యేయం
- న్యాయం పక్షానే నిలుస్తూ అర్థశతాబ్ది ప్రస్థానం
- తెలుగుజాతి ఆస్తి ఈనాడు సృష్టికర్త రామోజీ స్ఫూర్తి అజరామరం
- స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

6 లో

నాడు.. నేడు... ఏనాడూ..

## ఈనాడు అభిమతం, జనహితం

- ఈనాడుకు మంత్రి లోకేష్ స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

# గాల్లో.. మెడికల్ మేడలు!



- వైద్య విద్యకు వైసీపీ రిక్తహస్తం..
- ఐదేళ్ల అధికారంలో అంతా ఆర్భాటమే
- కళాశాలల నిర్మాణాలు గాలికొదిలేశారు
- ఎన్నికల ముందూ హడావుడి డ్రామాలు
- వైఫల్యాలు కప్పిపుచ్చడానికే నీలివార్తలు
- కూటమి సర్కారుపై వైసీపీ విష ప్రచారం
- ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న జగన్‌రెడ్డి

గాల్లో మెడికల్ మేడలుకట్టి రాష్ట్ర వైద్య విద్యకు తీరని ద్రోహం చేసిన జగన్‌రెడ్డి -ఎన్డీయే సర్కారుపై అసత్య ప్రచారానికి దిగడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. నిర్దుష్ట ప్రణాళికతో ముందుకెళ్లివుంటే ఈ ఏడాదినుంచి 500 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చివుండేవి. జగన్ అనుసరించిన అసమర్థ ప్రణాళికను నేషనల్ మెడికల్ కమిషన్ తిరస్కరించడంతో - ఆశలు పెంచుకున్న వైద్య విద్యార్థులకు అన్యాయం జరిగింది. ఐదేళ్ల అధికారంలో వైద్య విద్యపై అర్భాటం చేసి.. కొత్త కళాశాలల నిర్మాణాలను గాలికొదిలేశాడు జగన్. ఎన్నికల ముందు.. కొత్త కళాశాలల అందుబాటులోకి వచ్చేసినట్టే ప్రచారం చేసుకున్న జగన్-అనుమతులకు ఎన్ఎంసి 'నో' చెప్పిన విషయాన్ని దాచిపెట్టి వైద్య విద్యార్థులను దారుణంగా మోసం చేశాడు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకోడానికే -కూటమి సర్కారుపై విషం జిమ్ముతున్నాడు. ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న జగన్ -ప్రజా ప్రభుత్వంపై కపట సాక్షిలో బురదజల్లడమే నిత్యకృత్యంగా పెట్టుకున్నట్టు కనిపిస్తోంది.

8 లో

# ఆదివాసీ బతుకుల్లో అభివృద్ధి వెలుగులు

## తన ధ్యేయమన్న సీఎం చంద్రబాబు



- సమగ్ర ప్రణాళికతో పేదరికం రూపుమాపుతాం
- ఏఐ రోజుల్లో డోలీ మోతలు బాధాకరం, పరిస్థితి మారుస్తాం
- గిరిజన విద్యార్థుల కోసం విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు
- గిరిజనుల అభివృద్ధి కోసం ఇకపై చైతన్యం 2.0 కార్యక్రమం
- 2,191 గ్రామాలకు రోడ్ కనెక్టివిటీ కల్పిస్తాం
- రూ.2,373 కోట్లతో ప్రతి గిరిజన కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు
- కూటమి ప్రభుత్వంలో వివక్ష ఉండదు... కక్ష సాధింపులుండవు
- గత పాలకులు దోచిన ప్రజల సొమ్మును కక్కించి పేదలకే ఖర్చు చేస్తాం
- అరకు కాఫీతో పాటు ఆర్గానిక్ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం
- పాడేరులో మెడికల్ కాలేజీని రూ.500 కోట్లతో పూర్తి చేస్తాం
- లంబసింగిలో స్వాతంత్ర్య సమరయోధుల కోసం మ్యూజియం
- ప్రపంచ ఆదివాసీ దినోత్సంలో ముఖ్యమంత్రి చంద్రబాబు హామీలు
- గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యం, అడవి తల్లికి చీర సమర్పించిన సీఎం

అమరావతి (చైతన్యరథం): అన్ని రంగాల్లో గిరిజనులు ముందుండాలనేదే తన ఆకాంక్ష అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతామన్నారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తానన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఆదివాసీలు పండించిన ఉత్పత్తులు, తయారు చేసిన కళాకృతులను పరిశీలించారు. అరకు కాఫీని ఆస్వాదించారు. స్వాతంత్రోద్యమంలో ఆదివాసీల పాత్ర, చరిత్రను తెలియజేసేలా రూపొందించిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అడవి తల్లికి ఆదివాసీ చీరను సమర్పించారు. అనంతరం ఆదివాసీలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు.

గిరిజనులు పేదరికంలో పుట్టి పేదరికంలోనే చనిపోతున్నారు. పేదరికంలేని సమాజాన్ని మనం నిర్మించుకోవాలి. ఏ పని చేసినా పేదలను దృష్టిలో పెట్టుకోవాలి. ఆదివాసీల్లో పేదరికం ఎక్కువగా ఉంది... వారిని అన్ని విధాలా పైకి తీసుకొచ్చేందుకు నేను శ్రద్ధ తీసుకుంటాను. రాబోయే ఐదేళ్లలో నిర్దిష్ట ప్రణాళికతో పేదరికాన్ని తగ్గిస్తాం. పేరుకు పథకాలు ఇవ్వడం కాదు... వాటి ఫలితాలు ఇచ్చేలా ఉండాలి. గిరిజనుల జీవన ప్రమాణాల్లో మార్పులు తీసుకొస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ గురించి మాట్లాడుకుంటున్న ఈ రోజుల్లో కూడా డోలీ మోతలు కనబడటం చాలా బాధగా ఉంది. నేను రాజకీయ వివక్ష చూపించను...కక్ష సాధింపులకు పాల్పడను. కానీ రాష్ట్ర ప్రజల ఖజానాను, ఆస్తులను దోచిన వారిని శిక్షిస్తా. దోచిన సొమ్మును రికవరీ చేసి పేదలకు ఖర్చు పెడతా. గిరిజనుల జీవితాల్లో వెలుగులు రావాలని కోరుకుంటున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### గిరిజన అభ్యర్థుల కోసం డీఎస్సీ శిక్షణా కేంద్రాలు

ఇటీవల 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం. డీఎస్సీకి పోటీ పడే గిరిజన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ అందిస్తాం. గిరిజన విద్యార్థుల కోసం విశాఖ, విజయవాడ, తిరుపతిలో స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేస్తాం. ఆదివాసీల్లో అనేక కళలున్నాయి. అరకు గిరిజన నృత్యం దేశంలోనే ప్రత్యేకమైంది. అనేక కళలున్న ఆదివాసీలు చాలా రంగాల్లో వెనకబడి ఉన్నారు. ప్రతి యేడాది ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించాలని నాడు తెలుగుదేశం ప్రభుత్వంలోనే జీఓ నెంబర్ 123ను విడుదల చేసి నిర్వహించాం. కానీ గత ప్రభుత్వం ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించడం మానేసింది.

### ఆదివాసీల వెనకబాటుతనంపై సమగ్ర అధ్యయనం

మీలో అనేక కట్టుబాట్లు ఉన్నాయి. మైదానంలో ఉండే గిరిజనుల జీవన ప్రమాణాలు తక్కువగా ఉన్నాయి. ఏజన్సీలో ఉండే వారికి కనీసం రోడ్లు కూడా సరిగా లేవు. సమైఖ్య రాష్ట్రంలో చైతన్యం అనే కార్యక్రమం పెట్టి పెనుమార్పులకు శ్రీకారం చుట్టాం. మైదాన ప్రాంతాల్లో ఉండేవారి కంటే ఏజన్సీలో ఉండేవారికి వనరులు ఎక్కువ అందుబాటులో ఉంటాయి.అరకు కాఫీని ప్రమోట్‌చేశాం. అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలను అందిపుచ్చుకున్నాం. చాలా మంది ఆర్గానిక్ ఆహార ఉత్పత్తులను పండిస్తున్నారు. ఎక్కడా దొరకని తేనె మన ప్రాంతాల్లో దొరుకుతోంది. కాఫీకి ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా వ్యాపారంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు సాగును ప్రోత్సహించాం. ప్యారిస్‌లో కూడా ప్రస్తుతం అరకు కాఫీ అమ్ముతున్నారు. కొన్ని పెద్ద పత్రికలు కూడా అరకు కాఫీ గురించి రాస్తున్నాయి. వ్యవసాయంలో అరకు కాఫీ కూడా భాగమని కథనాలు రాస్తున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ కూడా గతంలో అరకు కాఫీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. ఆదివాసీల మహిళలు డ్వాక్రా సంఘాల్లో కూడా ఉన్నారు. పేద మహిళలను సంఘటిత శక్తిగా మార్చాలని నాడు ఆలోచించాను. మారుమూల ప్రాంతాల్లోని ఆడబిడ్డలు చేసే కుల, చేతి వృత్తులను ప్రోత్సహించాం. మల్టీ గ్రెయిన్ బిస్కెట్ల తయారీని ప్రోత్సహించాం. ఏ పని చేసినా అనునిత్యం సాధన చేస్తూ నైపుణ్యం పెంచు కుంటే ఆదాయం వస్తుంది. కానీ ప్రభుత్వం నుండి ఆధారం లేకపోవడంతో దెబ్బతిన్నారు. ఆదివాసీలు ఎందుకు వెనకబడి ఉన్నారో అధ్యయనం చేస్తున్నాను. ఈ రోజు నుండి చైతన్యం 2.0 ప్రారంభమైంది. దీని ప్రకారం ఎక్కడ పేదవారుంటే అక్కడికొచ్చి కావాల్సిన వనరులు అందించి పేదరికం నుండి బయటకు తీసు కొస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

మన దేశానికి రాష్ట్రపతిగా గిరిజన మహిళ ద్రౌపది ముర్ము ఉన్నారు, ఆమెను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి. పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రపతి అయ్యారంటే అదీ ఆదివాసీల్లో ఉండే ప్రతిభ. ఆదివాసీలు శౌర్యం, ప్రతిభ, నైపుణ్యం కలిగి ఉంటారు. ప్రకృతిని ఆరాధిస్తారు. ఎగ్జిబిషన్ లో ఏకలవ్యుడి ఫోటోలు చూశాను. గిరిజన కుటుంబంలో పుట్టాడు. విలువిద్యను అందించేందుకు గురువులు నిరాకరిస్తే పట్టుదలతో విద్యనభ్యసించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. అలాంటి వ్యక్తి గిరజనుల్లో పుట్టడం అదృష్టం. వ్యవసాయం, హస్తకళలు, నృత్యం, సంప్రదాయ ఆహారాలను గిరిజనులు పాటిస్తున్నారు. వాటిద్వారా అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం పోరాటంలో ఆదివాసీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బిర్సాముండా, తాత్యాబిల్, మన తెలుగువారైన కొమరం భీం లాంటి వాళ్లు బ్రిటీష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. అల్లూరి సీతారామరాజు మీ అండతోనే బ్రిటిష్‌వారి ఆధిపత్యాన్ని అంతం చేయడానికి పోరాడి ప్రాణత్యాగం చేశారు. అందుకే దేశానికే ముద్దుబిడ్డగా మిగిలారు.మీ త్యాగాలు, మీ మద్దతు జాతి మరవదు. దేశంలో 10.42 కోట్ల మంది గిరిజనులున్నారు. రాష్ట్రంలో 5.56 శాతం మంది ఉన్నారని సీఎం చంద్రబాబు వివరించారు.

### గత ప్రభుత్వం 16 సంక్షేమ పథకాలు రద్దు చేసింది

స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లైంది. చాలా వర్గాలు అభివృద్ధి చెంది ముందుకెళ్తున్నాయి. కానీ ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఆర్థికంగా వెనకబడి ఉన్నారు. ఆదివాసీల్లో పుట్టిన పిల్లలతో పాటు తల్లులు కూడా చనిపోతున్నారు. ఈ సంఖ్యను తగ్గించాలి. పిల్లల సంఖ్య తగ్గితే వృద్ధుల సంఖ్య పెరుగుతుంది. మన పిల్లలే మనకు ఆస్తి. వారిని బాగా చదివిస్తే మనం కష్టంలో ఉన్నప్పుడు చూసుకుంటారు. దేశంలో తలసరి ఆదాయం రూ.1.72 లక్షలు ఉంటే ఏపీలో రూ.2.20 లక్షలు ఉంది. కానీ ఆదివాసీల్లో రూ.1.20 లక్షలే ఉంది. పేదల జీవన ప్రమాణాలపై శ్రద్ధ పెడతాం. అన్ని విధాలా పైకి తీసుకొస్తాం. తెలుగుదేశం పార్టీ హయాంలో గిరిజనుల కోసం 16 పథకాలు తీసుకొచ్చాం. 199 గురుకులాలు తీసుకొచ్చాం. 2,705 విద్యా సంస్థల్లో ప్రస్తుతం 2,45,380 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఆదివాసీల్లో విద్యాభ్యాసం తక్కువగా ఉందని ఆలోచిం చిన ఎన్టీఆర్ ఏ ఊరిలో స్కూలు కావాలంటే ఆ ఊరి లోనే స్కూలు నిర్మించారు. గురుకుల పాఠశాలలు తీసు కొచ్చారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులే ఉపాధ్యాయు లుగా ఉండాలని చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. మీ పిల్లల విద్య కోసం 2014-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.450 కోట్లు ఖర్చు చేస్తే గత ప్రభుత్వం అందులో సగం కూడా ఖర్చు చేయలేదు. గిరిజన పిల్లలు అటవీ ప్రాంతాలకు పరిమితం కాకూడదని ఐఏఎస్, ఐఐఎం లలో చదవాలని శ్రద్ధ పెట్టాం. సివిల్ సర్వీస్ కోచింగ్ కు వెళ్లేందుకు 1000 మందికి రూ.13 కోట్లు ఖర్చు చేశాం. కానీ గత ప్రభుత్వం రూ.3లక్షలు మాత్రమే ఖర్చు పెట్టి ముగ్గురికే ట్రైనింగ్ ఇచ్చింది. గిరిజనుల్లో ప్రతిభ ఉంది... దాన్ని సానబెట్టి బయటకు తీయాలి. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి విదేశాల్లో చదువుకునేందుకు రూ.15 లక్షల చొప్పున సాయం అందించి 55 మందిని విదేశాలకు పంపాం. దీనికోసం రూ.7.5కోట్లు ఖర్చుపెట్టాం. కానీ గత ప్రభుత్వం అంబేద్కర్ పేరు తొలగించి జగన్ పేరు పెట్టుకుని ఒక్కరికి మాత్రమే విదేశీ విద్యను అందించింది. బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు,

- (మిగతా వివరాలు 3 లో)



# ఆదివాసీ బతుకుల్లో అభివృద్ధి వెలుగులు





(2వ పేజీ తరువాయి)

కార్పొరేట్ స్కూళ్లలో చదువించు కునేవారి కోసం ప్రభుత్వం నుండి ఫీజులు చెల్లించాం. గిరిపుత్రిక పథకం కింద 9,222మంది గిరిజన యువ తులకు రూ.56 కోట్లు పెళ్లికానుక అందించాం. దాన్ని కూడా గత ప్రభుత్వం నీరుగార్చింది. గిరిజనులు చని పోతే బీమా ద్వారా రూ.5లక్షలు చొప్పున ఆర్థికసాయం అందించాం. రహదారి సదుపాయం లేని ప్రాంతాల నుండి ఆసుపత్రులకు డోలీల్లో వెళ్తున్నారని గుర్తించి ఫీడర్ అంబులెన్సులు తీసుకొచ్చాం. కానీ గత ప్రభుత్వం వాటిని కూడా నిర్వీర్యం చేయడంతో మళ్లీ డోలీల్లో మొసుకొచ్చే పరిస్థితి వచ్చింది. గర్భిణులను డోలీల్లో తీసుకొస్తుంటే అందులోనే ప్రసవిస్తున్నారు. ఆధునిక యుగంలో ఉన్నాం... అయినా డోలీల్లో తీసు కొస్తున్నారంటే అందరూ బాధపడాలి. ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగితే మాతా,శిశుమరణాలు తగ్గుతాయి. సరైన పౌష్టికాహారం అందించేందుకు బాలింతలు, పిల్లలకు ఫుడ్ బాస్కెట్ ప్రవేశపెట్టాం. దోమల బెడద నుండి తప్పించుకోవడానికి దోమ తెరలు అందించాం. ట్రైకార్ ద్వారా ఉపాధి, భూమి కొనుగోలుకు రూ.685 కోట్లు ఖర్చు చేశాం. గిరిజన ప్రాంతాల్లో మొబైల్ టవర్లు ఏర్పాటు చేశాం. మేము ఉచితంగా కరెంట్ ఇస్తే దాన్ని కూడా గత ప్రభుత్వం రద్దు చేసింది. బాక్సైట్ తవ్వకాలు నిలిపేస్తే లేట్ రైట్ పేరుతో దొంగదారిలో తవ్వకాలు చేశారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు.

## లంబసింగిలో మ్యూజియం

ఆరోగ్యం,ఆర్థికంతో పాటు కుటుంబానికి కావాల్సిన వసతులపై సమగ్రధానం తీసుకొస్తాం. ఇంకా విద్యుత్తు, మరుగుదొడ్లతో పాటు తాగునీరు లేని గ్రామాలున్నాయి. ఈ గ్రామాల్లో ప్రతి ఇంటికీ కనీస అవసరాలు కల్పిస్తాం. గిరిజన వాడల్లో రోడ్లు, వీధిదీపాలు ఏర్పాటు చేస్తాం. పాఠశాలకు పిల్లలందరూ వెళ్తున్నారో లేదో కూడా సమీక్ష చేస్తాం. గ్రామంలోని వనరులు ఉపయోగించి ఆదాయం పెంచే మార్గం చూపిస్తాం.



ట్రైకార్ ద్వారా రుణాలు ఇస్తాం. 2014-19 మధ్య ఇచ్చినట్లుగానే ఇన్నోవా కార్లు అందిస్తాం. గతంలో 80 స్కూళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చాం... వాటి కోసం కొత్త భవనాలు నిర్మిస్తాం. గిరిజనుల్లోని సమర యోధుల త్యాగాలను తెలియజేసేందుకు లంబసింగిలో మ్యూజియం ఏర్పాటు చేస్తాం. గ్రామ సచివాలయాల్లో పని చేసే ఏఎన్ఎంలను ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లలో పెట్టి పిల్లల ఆరోగ్యాన్ని పరీక్షించేలా చేస్తాం. దేశంతో పాటు, ప్రపంచంలోని ముఖ్య నగరాల్లో అరకు కాఫీని ప్రమోట్ చేసి మరింత గుర్తింపు తీసుకొస్తాం. అరకు కాఫీ నాణ్యతను పెంపొందిస్తాం. వాణిజ్య పంటల కంటే కాఫీ పంటకు ఆదాయం అధికంగా వచ్చేలా చేస్తాం. మీరు పండించే ఆర్గానిక్ పంటల ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయం కల్పిస్తాం. తయారు చేసే వస్తువులను ఓఎన్డీసీ ప్లాట్ ఫాం ద్వారా వినియోగదారులకు నేరుగా వినియోగించేలా చేస్తాం. జీవో నంబర్ 3 నాకు బాగా గుర్తు ఉంది...నేనే తీసుకొచ్చా. విశాఖలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి ఉపఎన్నికలు ఉండటం వల్ల మాట్లాడలేకపోతున్నా...మీ పిల్లల భవిష్యత్తుకు ఏం చేయాలో అదంతా చేస్తా. సీతంపేట ఐటీడీఏలో రూ.7 కోట్లతో సమగ్ర పసుపు ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం. ఎన్టీఆర్ అడ్వంచర్ పార్కు ను రూ.2.54 కోట్లతో అభివృద్ధి చేస్తాం. పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని కొమరాడ మండలంలోని పూర్ణపాడు-లాబేసు గ్రామాల మధ్య నాగావళి నదిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తాం. చింతూరు ఐటీడీఏ పరిధిలో 11 ఎత్తిపోతల పథకాలను రూ.2.5 కోట్లతో నిర్మిస్తాం. పాడేరులో మెడికల్ కళాశాలను రూ.500 కోట్లు ఖర్చు చేసి పూర్తి చేస్తాం. 418 ఏకోపాధ్యాయ పాఠశాలలకు రూ.50 కోట్లతో భవనాల నిర్మాణం పూర్తి చేస్తాం. అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో ప్రధాన కేంద్రంలో మూడు ప్రధాన రహదారుల కారిడార్ ను రూ.50 కోట్లతో పూర్తి చేస్తాం. పాడేరు ఏజన్సీలో రూ.10 కోట్లతో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తాం. 2,191 గిరిజన గ్రామాలకు త్వరలో రోడ్డు మార్గాలు నిర్మిస్తాం. 16,816 గిరిజన నివాస ప్రాంతాలకు తాగునీరు లేదు, ఆ ప్రాంతాలకు కుళాయి ద్వారా నీరు అందిస్తామని సీఎం చంద్రబాబు హామీల వర్షం కురిపించారు.

## భూములు దోచుకునేందుకు గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని రద్దు చేశాం

'ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మీకు శుభాకాంక్షలు తెలపడమే కాదు... నిర్దిష్ట ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. అరకు పార్లమెంట్ పరిధిలోని 5 స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించారు. మంచి పనులు జరగాలంటే ఆలోచనా విధానం కూడా మారాలి. మొన్నటి ఎన్నికల్లో సుడిగాలి వచ్చింది...ఆ సుడిగాలిలో తిరిగి రానంతగా జగన్ కొట్టుకుపోయారు. దీనికి కారణం అవినీతి, దోపిడీ, పేదల పొట్టకొట్టే పాలకులు ఉండటమే. గత ప్రభుత్వంలో ఎవరికీ న్యాయం జరిగలేదు. గిరిజనులకు రుణాలు ఇవ్వలేదు. మీ పిల్లల భవిష్యత్తును నిర్వీర్యం చేశారు. గిరిజనులపై దౌర్జన్యాలు చేసి కేసులు పెట్టారు. అందుకే నిశ్శబ్ద విప్లవం వచ్చి ఎవరూ ఊహించని విధంగా 93 శాతం స్థానాలు కూటమికి వచ్చాయి. వైసీపీ పాలనలో గిరిజనులు అనేక కష్టాలు అనుభవించారు. వైసీపీ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పులు చేసింది..వాటికి ప్రతి నెలా వడ్డీలు కట్టాలి. అయినప్పటికీ ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగానే పింఛను రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచి పెద్దకొడుకుగా ఉన్నా. ఎన్నికల సమయంలో వాలంటీర్ల లేకుంటే పింఛన్లు ఇవ్వలేరని చెప్పి 35 మంది వృద్ధుల ప్రాణాలు తీశారు. కానీ మనం వాలంటీర్లు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులతోనే పంపిణీ చేపట్టి ఒక్కరోజులోనే 97 శాతం మందికి పింఛన్లు అందించాం. అసాధ్యాన్ని సుసాధ్యం చేసే శక్తి తెలుగుదేశం పార్టీకి ఉంది. ఈ నెల 15న అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతాల్లోని అన్ని మండలాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. ల్యాండ్ టైట్లింగ్ యాక్టు ద్వారా మీ భూములను దోచుకోవాలని చూశారు. అందుకే ఆ చట్టాన్ని రద్దు చేశామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యేలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## గిరిజనులకు చంద్రబాబు, లోకేష్ శుభాకాంక్షలు

అమరావతి: అంతర్జాతీయ గిరిజన దినోత్సవం సందర్భంగా గిరిజనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. జనజీవన ప్రధాన స్రవంతిలో గిరిజనులు భాగస్వాములు కావాలనేది తెలుగుదేశం పార్టీ మూల సిద్ధాంతాలలో ఒకటని.. అందుకే నాటి తెలుగుదేశం హయంలో వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాల పెంపు కోసం



అనేక కార్యక్రమాలు అమలు చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశామని, అరకు కాఫీకి, గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు కోసం ప్రోత్సాహాన్ని అందించామన్నారు. గిరిజన జాతులను కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని సమున్నతంగా నిలబెట్టడమేనని..రాబోయే రోజుల్లో కూడా గిరిజన వర్గాలకు అన్ని విధాలుగా అసరాగా నిలబడతామని, గిరిజనులకు, వారిబిడ్డలకు మంచి భవిష్యత్‌ను అందిస్తామని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

**మంత్రి నారా లోకేష్..**

స్వచ్ఛమైన మనసులు... ప్రకృతిని ప్రేమించే మనుషులు. సమాజానికి ప్రకృతి సంపద పంచడమే తప్ప తిరిగి ఏమీ ఆశించని ఆదివాసీలు వ్యక్తిత్వం నిత్య స్ఫూర్తి అని మంత్రి లోకేష్ ఎక్స్‌లో



పేర్కొన్నారు. ప్రపంచ ఆది వాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన సోదరసోదరీ మణులకు శుభాకాంక్షలు అంటూ మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

## ఆదివాసీల సంప్రదాయాలను కాపాడతాం

**- మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి(చైతన్యరథం): ఆదివాసీల సంస్కృతికి నిదర్శనమైన 'ఆదివాసీల భాష'ను సంరక్షించి సవర భాషకు లిపిని నిక్షిప్తం చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు స్ఫూర్తితో ఆదివాసీల సంప్రదాయాలను కాపాడేందుకు కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిపుత్రులకు శుక్రవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ సంస్కృతి, సమష్టి జీవన విధానానికి



ప్రతిబింబాలు ఆదివాసీలు.. పరస్పర సహ కారం, నిష్కల్మష జీవితాలకు నిలువుటద్దం గిరిపుత్రులు అని కొనియాడారు. సహజ వాతావరణంలో, స్వచ్ఛమైన విధానంలో జీవనం సాగిస్తున్న గిరిపుత్రుల సమగ్ర అభివృద్ధికి,మౌలిక వసతుల కల్పనకు ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## సీఎస్ తో వైస్ అడ్మిరల్ ఏవై సర్దేశాయి భేటీ

అమరావతి(చైతన్యరథం): న్యూఢిల్లీలోని భారత నావికాదళ ప్రధాన కేంద్రం వైస్ అడ్మిరల్ ఎవై సర్దేశాయి శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు రాష్ట్రంలో నావికాదళ కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రియర్ అడ్మిరల్ గిరిష్ కె. గార్గ్(విఎస్ఎం), రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా పాల్గొన్నారు.



## నాణ్యమైన విద్యాబోధనతో..

# ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెంచాలి

- ప్రైవేటు స్కూళ్లకు దీటుగా తయారు చేయాలి
- అన్ని స్కూళ్ళలో తప్పనిసరిగా ఇంటర్ నెట్ సౌకర్యం
- సీఎంతో సహా అందరం మోడల్ పీటీఎం సమావేశాలకు హాజరవుతాం
- గత ప్రభుత్వం వేలకోట్లు వెచ్చిస్తే 2లక్షలమంది విద్యార్థులు ఎలా తగ్గారు?
- బాల్యం నుంచే మహిళలను గౌరవించేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు
- 'సాల్ట్' ప్రాజెక్టుపై పాఠశాల విద్య అధికారులతో సమీక్షలో మంత్రి లోకేష్



అమరావతి: నాణ్యమైన విద్యాబోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచాల్సి ఉందని రాష్ట్ర విద్య,ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సహకారంతో అమలవుతున్న సపోర్టింగ్ ఆంధ్రాస్ లెర్నింగ్ ట్రాన్స్‌ఫర్మేషన్ (సాల్ట్-ఎస్ఏఎల్‌టీ) పాజెక్టు అమలుతీరుపై పాఠశాల విద్య అధికారులు, సంబంధిత ఏజన్సీల ప్రతినిధులతో ఉండవల్లి నివాసంలో శుక్రవారం మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో సాల్ట్ ప్రాజెక్టు అమలులో వెనుకబాటుకు కారణాలను తెలుసుకున్నారు. నాడు-నేడు, సాల్ట్ వంటి పథకాలపై గత ప్రభుత్వం వేలకోట్లు ఖర్చు చేసినట్లు కాగితాల్లో చూపుతోందని, అదే నిజమైతే గత ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షల మంది విద్యార్థులు ఎందుకు తగ్గారని ప్రశ్నించారు. దీనిపై లోతైన విశ్లేషణ చేసి, నాణ్యమైన విద్య అందించి మెరుగైన ఫలితాల సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. రాబోయే ఐదేళ్లలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్ నెట్ తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రాథమిక పాఠశాలల స్థాయిలో ఎసెస్‌మెంట్ మరింత శాస్త్రీయంగా ఉండే విధంగా డిజైన్‌లో మార్పులు చేయాలని ప్రథమ్ సంస్థ ప్రతినిధులకు సూచించారు. డిజిటలైజ్డ్ ఎసెస్‌మెంట్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించి ఆన్ లైన్‌కు అనుసంధానించడంపై దృష్టిసారించాలని ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్ సంస్థను ఆదేశించారు. టీచింగ్ టూల్స్ అబ్జర్వేషన్, ఆబ్జెక్టివ్ ఓరియంటెడ్ బోధనాపద్ధతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని లీడర్ షిప్ ఫర్ ఈక్విటీ (ఎల్ఎఫ్ఇ) ప్రతినిధులకు సూచించారు. ఆయా ఏజన్సీలు నిర్వహిస్తున్న ఎసెస్‌మెంట్, శిక్షణా కార్యక్రమాలు అర్థవంతంగా, ఫలితాల మెరుగుదలకు దోహదపడేలా ఉండాలన్నారు. ఇంటర్మీడియట్‌లో మార్కులకు బదులుగా గ్రేడింగ్ విధానాన్ని అమలుచేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యే వరకు ప్రజాప్రతినిధులంతా మోడల్ పీటీఎం సమావేశాలకు హాజరై తల్లిదండ్రుల మనోగతాన్ని తెలుసుకుంటామని, ప్రభుత్వ పాఠశాలల మెరుగైన పనితీరు కోసం తల్లులను భాగస్వాములను చేయాలని అన్నారు. బాల్యం నుంచే మహిళలను గౌరవించేలా వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠ్యాంశాల్లో మార్పులు చేయాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, డైరక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరక్టర్ కృతికా శుక్లా,సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు, పిడబ్ల్యుసి ప్రతినిధులు సుచీంద్ర కుమార్, సోనాల్ శివగుండే, సునీత, కె.సురేష్‌బాబు (ప్రథమ్), దత్తాత్రేయ, మజీద్(ఎడ్యుకేషనల్ ఇనిషియేటివ్స్), వైభవ్ పాండే, నాగ సాయికృష్ణ(కైవల్య ఫౌండేషన్), సిద్దేష్ శర్మ (లీడర్ షిప్ ఫర్ ఈక్విటీ) తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్టీసీని సర్వ నాశనం చేశారు
- రవాణా మంత్రి మచిలీపట్నానికి చేసిందేమీ లేదు
- విలీనం పేరుతో కార్మికుల జీవితాలతో చెలగాటమాడారు
- మచిలీపట్నం బస్టాండ్‌లో కనీస సదుపాయాలు కల్పించలేదు
- బస్సు ప్రయాణమంటేనే ప్రజలు భయపడే దుస్థితికి తెచ్చారు
- ఉచిత బస్సు ప్రయాణంపై మార్గదర్శకాలు రూపొందిస్తున్నాం
- గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యలు
- మచిలీపట్నం డిపోలో ఐదు నూతన బస్సుల ప్రారంభం

మచిలీపట్నం (చైతన్యరథం): రాష్ట్ర రవాణా రంగాన్ని అభివృద్ధిబాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు,ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం బస్టాండ్ వద్ద నూతనంగా కొనుగోలుచేసిన బస్సుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు మంత్రిని గజమాలతో సత్కరిం చారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి బస్సులను ప్రజలకు అంకితమిచ్చారు. అనంతరం మాట్లాడుతూ ఆర్టీసీ ఆదాయం పెంచడమే లక్ష్యంగా గతంలో కార్గో సేవలను చంద్రబాబు ప్రారంభించారని, ప్రస్తుతం కొత్త బస్సులతో ఆర్టీసీకి సరికొత్త హంగులు జోడించారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1500 కొత్త బస్సులు కొనుగోలు చేయాలని నిర్ణయించి తొలి విడతలో 200 బస్సులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. మచిలీపట్నం డిపోకు 5 కొత్త బస్సులు కేటాయించినట్లు వివరించారు. విలీనం పేరుతో ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగుల జీవితాలతో గత ప్రభుత్వం చెలగాటం ఆడిందనిని..వారి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చిందని మండిపడ్డారు. కానీ చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆర్టీసీ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేలా చర్యలు తీసుకున్నారన్నారు. అదే సమయంలో గత ప్రభుత్వం చేసిన విధ్వం సం నుంచి ఆర్టీసీ వ్యవస్థను బయటకు లాగే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

నాడు చంద్రబాబు తీసుకున్న కార్గో సేవల నిర్ణయంతో ఆర్టీసీకి మెరుగైన ఆదాయం సమకూరు తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే ఆడబిడ్డలకు శుభవార్త చెబుతామని, ఉచిత బస్సు ప్రయాణానికి మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. గతంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్నవారు ఆ శాఖకు చేసిందేమీ లేదన్నారు.

మచిలీపట్నం ఆర్టీసీ డిపోలో మురుగు నీరు చేరి అవస్థలు పడుతున్నా నాడు కనీస సదుపాయాలు కూడా కల్పించకపోవడంతో ప్రజలు బస్సు ప్రయాణమంటేనే భయపడే దుస్థితికి తెచ్చారని ధ్వజమె త్తారు. ఇప్పటికీ వర్షం వస్తే రోడ్లపై ఉండాల్సిన మురుగు మొత్తం బస్టాండ్‌లోకి చేరుతోం దని, గత ప్రభుత్వ పాపాల నుంచి మచిలీపట్నాన్ని కాపాడుకునేందుకు శక్తి వంచన లేకుం డా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



చైతన్యరథం

# జగన్‌కు జగనే శత్రువు!!

ఎదుటివాడికి గోతులు తవ్వేవాడు.. తాను తవ్విన గోతిలో తానే పడతాడన్నది పెద్దలు చెప్పే మాట. అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని అధోగతికి తీసుకెళ్లిన జగన్ -తాను తవ్విన గోతుల్లో తానే పడుతున్నాడు. ఐదేళ్లపాటు పగ, ప్రతీకార రాజకీయాలనే అనుసరించిన జగన్.. రాష్ట్రంలో వేళ్లూనుకున్న నైతిక రాజకీయ పాలనను తట్టుకోలేకపోతున్నాడు. కేవలం చంద్రబాబు ప్రతిష్టను మసకబార్చే రాజకీయాలను అనుసరిస్తూ.. తన గోతులు తానే తవ్వుకుంటున్నాడు. జగన్ సహజ రాజకీయ స్వభావాన్ని అర్థం చేసుకున్న జనం -సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా అవమానించారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ ఎవరినైతే అవమానాలకు గురిచేశాడో.. ఆ మహానేత చంద్రబాబును గుండెలకెత్తుకున్నారు. ఈ రెండు పరిణామాలే జగన్‌ను తీవ్ర ఫ్రస్టేషన్‌కు గురిచేశాయి. అధికారంలోకి వస్తే వేటాడతారనుకున్న చంద్రబాబు అత్యంత సహనం ప్రదర్శించడం -కొందరు వైసీపీ నేతల్లో పరివర్తనకు, మరికొందరిలో తీవ్రభయానికి కారణమైంది. జగన్‌ను వదిలి పార్టీ నేతలు మారిపోతున్నారు, పారిపోతున్నారు! సమర్థతతో రాష్ట్రాన్ని గెలిచిన చంద్రబాబు, అత్యంత సహనంతో ప్రత్యర్థులనూ గెలిచారా? ఒంటరవుతున్న జగనే సమాధానం చెప్పాలి!!



- నిట్టనిలువునా కుంగుతున్న వైఎస్సార్ కాంగ్రెస్
- పక్కదారులు వెతుక్కుంటున్న నేతలు, శ్రేణులు
- అయినా.. శవరాజకీయాలవైపే అధినాయకుడు
- చెరపకురా చెడేవు సామెతను తలపిస్తోన్న వైసీపీ
- చంద్రబాబు సహనమే.. ముసలానికి కారణమా?

అమరావతి (చైతన్య రథం): చెరపకురా చెడేవు అన్నది తెలుగు సామెత. ఇప్పుడు వైసీపీలో అదే జరుగుతోంది. ఏపీని విధ్వంసం పాల్జేసిన వైసీపీ -వినాశనంవైపు పరుగులు తీస్తోంది. అహంతోను, అక్కసుతోను తప్పులమీద తప్పులు చేసుకుంటూ వెళ్తోన్న జగన్.. తనకు తానే శత్రువుగా మారుతున్నాడు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించినట్టే.. అనైతిక, అసంబద్ధ రాజకీయంతో పార్టీని భ్రష్టుపట్టిస్తుంటే -జగను వైఖరిని వైసీపీ నాయకులు, శ్రేణులే జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీలో ఇమడలేక, అధినాయకుడికి పరిస్థితిని చెప్పుకోలేక -తప్పుకోవడమే ఉత్తమమార్గమన్న విధానాన్ని అనుసరిస్తున్నారు. గత కొద్దిరోజులుగా వైసీపీలో సంభవిస్తున్న పరిణామాలు -కొద్దిరోజుల్లోనే పూర్తిగా ఖాళీ అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. అయినా.. తీరుమార్చుకోని జగన్ అబద్ధాలు, అనైతిక రాజకీయంతో ముందుకెళ్తుండటం విడ్డూరమే.

సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయంతోనే వైసీపీలో ముసలం మొదలైంది. అప్రతిహత విజయం సాధించిన కూటమి చేతిలో చావుదెబ్బ తప్పదన్న భయాందోళన వైసీపీ నేతల్లో మొదలైంది. ఐదేళ్ల అధికారంలో ఉన్నపుడు కీచకపర్వాన్ని తలపించిన నేతలంతా -కూటమి వేటక బలైపోవడం ఖాయమనే బెదిరిపోయారు. అధికారంలోవున్న వైసీపీ విపక్షాలను ఊచకోత కోసిన ఘట్టాలకు ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వలేదు. 'తప్పుచేసిన వాళ్లు చట్టబద్ధంగా శిక్షార్హులే' అంటూనే -వైసీపీ ఏలుబడిలో విధ్వంసానికి గురైన ఏపీ పునర్నిర్మాణంపైనే దృష్టిపెట్టారు. 'రాజకీయాల్లో పగా ప్రతీకారాలకు తావుండకూడదు' అంటూ ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన సమయంలోనే చంద్రబాబు ప్రకటించారు. ప్రకటించడమే కాదు, దాన్ని చేతల్లోనూ చూపించారు. ఓటమి తరువాతా.. ఎన్డీయే సర్కారుపై విషంగక్కడానికి వైసీపీ అధినాయకుడు అనేక సందర్భాలు వెతుక్కున్న తరుణంలోనూ చంద్రబాబు చూపించిన సహనశీలతే.. ఇప్పుడు వైసీపీ పుట్టిముంచే పరిస్థితి తెచ్చింది. జగన్ విధ్వంస రాజకీయాన్ని తిప్పికొట్టిన ప్రజలకూ.. ఓటమి తరువాత జగన్ సహజ నైజం పూర్తిగా అర్థమైంది. అటు ప్రజాక్షేత్రంలో ఎదురైన అవమానభారం.. ఇటు ప్రత్యర్థి చంద్రబాబు ప్రదర్శించే సహనం.. వైసీపీ అధినేత జగన్‌కు ఊపిరాడనివ్వలేదు. చంద్రబాబును అభాసుపాల్జేయడానికి వేసిన ఎత్తుగడలన్నీ బూమరాంగై తిరిగి తగులుతుండటంతో జగన్ బ్యాలెన్స్ తప్పినట్టే కనిపిస్తున్నాడు. ఈ పరిణామాలే వైసీపీ నేతలను మరింత భయపెడుతున్నాయి. ముఖ్యమంత్రి మౌనం.. కొందరిలో పరివర్తనకు దారితీస్తే.. మరికొందరిలో పార్టీని వీడటం మంచిదన్నంత భయాందోళనకు గురి చేసింది. ఈ పరిణామాలే -వైసీపీ ఉనికికే ముసలం తెచ్చాయని చెప్పక తప్పదు.

ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత -వైసీపీకి చిక్కుల్లో పడటానికి కారణమిదే. బహిరంగంగానే ప్రజలు ముఖంమీద ఉమ్ముతుంటే.. వైసీపీ నాయకులు దిక్కుతోచని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. రహస్య ప్రదేశాలకే పరిమితమవుతున్నారు. శవ రాజకీయాలు చేసే మీకెందుకు రాజకీయాలంటూ ప్రజలు ప్రశ్నిస్తుంటే... అధినాయకుడి శవరాజకీయాలకు సమాధానం చెప్పలేక సతమతమవుతున్నారు. ఒకవైపు ఓటమి బాధ, మరోవైపు నియోజకవర్గాల్లో తలెత్తికోలేని పరిస్థితిలో వైసీపీ నాయకులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. దాంతో వైసీపీనుంచి ఒక్కొక్కరిగా బయటకు క్యూగట్టడం కనిపిస్తోంది. వైసీపీలో రాష్ట్రమంతటా రాజీనామాలు మొదలయ్యాయి. పార్టీ అధికారంలో ఉన్నపుడు.. క్షేత్రస్థాయిలో ఎటువంటి అభివృద్ధి చేయలేకపోవడం కూడా ఇప్పుడు ఆ పార్టీ నాయకులకు శాపమైంది. ఇక అభివృద్ధివైపే మా పరుగులంటూ స్థానిక నేతలు వైసీపీని వీడుతున్నారు. పార్టీ పరిణామాలు జీర్ణించుకోలేక ఎన్నికలకు ముందే పలువురు కీలక వైసీపీ నేతలు కూటమి పక్షాన చేరిపోయిన ఉదంతాలు ఇక్కడ ప్రస్తావనార్హం.

పార్టీలో కష్టపడ్డవారికి, త్యాగాలు చేసినవారికి గుర్తింపు లేదంటూ మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య వైసీపీని ధీకొట్టి బయటకు రావడం తెలిసిందే. పార్టీ ఆవిర్భావం నుంచీ ఉన్నా తనకు తగిన గుర్తింపు, ప్రాధాన్యం లభించలేదని, పార్టీ అధికారంలో ఉన్నా నియోజకవర్గ ప్రజలకు న్యాయం చేయలేకపోయానని, ఇప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ వీడుతున్నానంటూ పెండెం దొరబాబులు బహిరంగ ప్రకటన చేసి.. వైసీపీ చేయి వదిలేశారు. ఇప్పుడు తాజాగా వ్యక్తిగత కారణాలు చూపుతూ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఏలూరు అసెంబ్లీ ఇంచార్జ్ పదవికి రాజీనామా చేస్తున్నట్టు మాజీమంత్రి ఆళ్ల నాని అధినాయకుడు జగన్‌రెడ్డికి రాజీనామా లేఖ పంపారు. టీడీపీని వీడి వైసీపీలో చేరిన మాజీ మంత్రులు శిద్దా రాఘవులు, రావెల కిషోర్‌బాబు, మాజీ ఎంపీ కేశినేని నాని, మాజీ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్‌వంటివారు వైసీపీనుంచి బయటకు వచ్చేశారు. వైకాపా ఎంపీపీలు, కార్పొరేటర్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, మేయర్లు ఆ పార్టీని వదిలి.. అధికార తెలుగుదేశం ఆశీర్వాదం అందుకుంటున్నారు. దాంతో కార్పొరేషన్లలో వైసీపీ బలం సన్నగిల్లుతుంది. వారు పోతేపోనీలే మిగిలిన వారు అండగా ఉంటారనుకున్న నేతలు సైతం వైసీపీకి గుడ్‌బై చెప్తుండటం.. ప్రమాదంలో పడిన పార్టీ ఉనికిని తేటతెల్లం చేసేదే.

కొంతమంది ముఖ్య నేతల సమావేశంలో.. 'ఉంటే ఉంటారు, పోతే పోతారు' అని జగన్‌రెడ్డి ఎమ్మెల్సీలపై చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీలూ సందిగ్ధంతో రగిలిపోతున్నారు. మండలి వైస్ ఛైర్మన్ సైతం వైసీపీని వీడి టీడీపీలోకి చేరుతారని, ఇప్పటికే టీడీపీతో టచ్‌లోకి వచ్చారన్న కథనాలకు ఇది బలం చేకూరుస్తుంది. ఇక స్థానిక సంస్థల ఎన్నికల్లో అడ్డగోలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడి ప్రత్యర్థిని నామినేషన్ కూడా వెయ్యనివ్వకుండా దౌర్జన్యకాండ కొనసాగించి ఏకగ్రీవాలు చేసుకున్నా.. ఇప్పుడు మాత్రం వైసీపీని వలసల బాట వణికిస్తుంది. వైసీపీ ఎంపీలు, మరికొంతమంది వైసీపీ నాయకులు కూడా కూటమిలో చేరుతారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. వైసీపీ కార్యాలయాలవైపు చూసే నాయకులే కరవయ్యారంటే అతిశయోక్తి కాదు. దీంతో జిల్లాల్లోని పలు వైసీపీ కార్యాలయాలు ఖాళీ అవుతున్నాయి. తాళాలు పడుతున్నాయి.

చేసిన పాపాలు వెంటాడుతుంటే.. వ్యక్తిగత పరిస్థితిని చక్కదిద్దుకునేందుకు గడిచిన 60 రోజుల్లో ఎనిమిది సార్లు బెంగళూరు వెళ్లాల్సివచ్చింది జగన్‌కు. అధికారంలోవున్న ఐదేళ్లూ త్యాడేపల్లి ప్యాలెస్‌నుంచి బయటకు అడుగుపెట్టని, అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా నేతలను లోపలకి అడుగుపెట్టనివ్వని జగన్.. సరిదిద్దుకోలేని తప్పులు చేసి తను కూర్చున్న కొమ్మను తానే నరుక్కున్నాడు. ఇప్పుడు కార్యకర్తల మధ్యకొచ్చి కపట ప్రేమ చూపిస్తున్నా.. నమ్మే పరిస్థితి లేదు. పగలూ ప్రతీకారాలకు అలవాటుపడిన వైసీపీ కార్యకర్తలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని ప్రాణాలు తీసుకుంటుంటే -జగన్ మాత్రం ఆ శవాలపై రాజకీయం చేస్తూ పబ్బం గడుపుకోవడం కనిపిస్తోంది.

జగన్ మాయనుంచి బయటపడి వాస్తవాలను ఇప్పుడిపుడే అవగతం చేసుకుంటున్న ముఖ్య నేతలైతే.. నేరస్తులను వెంటేసుకొని తిరుగుతున్న జగన్ వెంట ఎలా తిరుగుతామని తెగేసి చెప్తున్నారు. మొత్తానికి వైసీపీలో ముసలం పరాకాష్టకు చేరుతోంది. ఇదే -కాంగ్రెస్‌లోకి వైసీపీ విలీనం కాబోతోందన్న ప్రచారానికి బలం చేకూరుస్తోంది. ఏపీని విధ్వంసం పాల్జేసిన జగనే -తన సహజ నైజంతో వైసీపీని వినాశనంవేపు నడిపించాడు. ఇప్పుడు - జగన్‌కు జగనే శత్రువు!!

నాడు.. నేడు... ఏనాడూ..

## ఈనాడు అభిమతం, జనహితం

- మంత్రి లోకేష్ స్వర్ణోత్సవ శుభాకాంక్షలు

అమరావతి(చైతన్యరథం): జనహితమే అభిమతంగా, సమాజ శ్రేయస్సు కోసం ఈనాడు ప్రారంభించిన అక్షర ప్రస్థానానికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అక్షర సైన్యానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. నాడు, నేడు, ఏనాడూ ఈనాడుది ప్రజామార్గం అని ఒక ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు. ప్రజాపక్షమై ప్రభుత్వాలతో ప్రజాస్వామ్య పద్ధతిలో ఈనాడు నిత్యం అక్షర యుద్ధం చేస్తూనే ఉంది. పాలకులు కక్ష కట్టి ఆస్తులు ధ్వంసం చేసినా, తప్పుడు కేసులతో వేధించినా జనానికి రక్షగా నిలుస్తూనే ఉంది. పత్రిక ద్వారా సమాజానికి దిక్సూచిగా నిలవడం ఈనాడుకే చెల్లింది.

విద్య, విజ్ఞానం, వినోదం, ఉద్యోగం, వ్యవసాయం, క్రీడలు, వ్యాపారం, టెక్నాలజీ, స్వయం ఉపాధి, స్ఫూర్తివంతమైన కథనాలు.. సమస్త సమాచారం పాఠకులకు అందించి తెలుగు లోగిళ్లలో చైతన్య క్రాంతిగా నిలిచింది ఈనాడు. గుడ్ మార్నింగ్ అంటూ తెలుగువారిని మేల్కొలిపే ఈనాడు వెయ్యేళ్లు వర్థిల్లాలని ఆకాంక్షిస్తున్నాను. ఈనాడు 50 ఏళ్ల సంబరం సమయంలో వ్యవస్థాపక చైర్మన్ రామోజీరావు లేకపోవడం బాధాకరం. కానీ ఈనాడు రూపంలో ఆయన మన మధ్యే జీవించి ఉంటారు. అర్ధ శతాబ్దం పాటు విలువలు, నిబద్ధత, విశ్వసనీయతతో సమాజ హితం లక్ష్యంగా దిగ్విజయంగా ఈనాడుని నడిపిస్తున్న యాజమాన్యం, ఉద్యోగులు, జర్నలిస్టులకు హృదయపూర్వక శుభాభినందనలు. ఈనాడు ఎడిటర్ నుంచి ఇంటికి ఈనాడు పేపర్ వేసే బాయ్ వరకు దశాబ్దాలుగా చూపిస్తున్న అంకితభావం ప్రశంసనీయమని లోకేష్ పేర్కొన్నారు.

## ఏపీకి రూ.2812.98 కోట్ల ఉపాధి హామీ నిధులు

ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

అమరావతి(చైతన్యరథం):ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో మదర్ శాంక్షన్ కింద కేంద్ర గ్రామీణాభి వృద్ధి శాఖ ఉపాధి హామీ వేతనాల చెల్లింపుల నిమిత్తం 21.5 కోట్ల పనిదినాలకు రూ.5743.90కోట్లు మంజూరు చేసిందని ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రి పవన్‌కళ్యాణ్ తెలిపారు. కాగా గతంలో ఆమోదించిన 15కోట్ల పనిదినాలకు సంబం ధించి వేతన నిధులు రూ.2934.80 కోట్లు విడుదల చేసిందని, అదనంగా ఇప్పుడు రూ.2812.98 కోట్లను మంజూరు చేస్తూ కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వు లు ఇచ్చిందని చెప్పారు. ఇప్పటివరకు ఈ ఆర్థిక సంవ త్సరంలో రూ.2809.10కోట్లు రోజువారీ వేతన ఎఫ్‌టీ వోల అప్‌లోడ్ ఆధారంగా నేరుగా కూలీల ఖాతాలకు జమ అయ్యాయని, మిగిలిన మొత్తాలు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరలోనే ఖాతాలకు జమ అవుతాయని వెల్లడించారు.

# 50 ఏళ్ల అక్షర శిఖరం ఈనాడు

- పాలకులెవరైనా ప్రజాహితమే ధ్యేయం
- న్యాయం పక్షానే నిలుస్తూ అర్ధశతాబ్ది ప్రస్థానం
- తెలుగుజాతి ఆస్తి ఈనాడు సృష్టికర్త రామోజీ స్ఫూర్తి అజరామరం
- స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): ఈనాడు దినపత్రిక ఐదు దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. అక్షర యోధుడు రామోజీరావు తెలుగు జర్నలిజంపై వేసిన తిరుగులేని ముద్ర ఈనాడు దినపత్రిక అన్నారు. ఈ పత్రిక అప్రతిహతంగా తన 50ఏళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు, పాఠకులకు, జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం చంద్రబాబు ఒక ప్రకటన విడుదల చేశారు.

జనం కోసమే జర్నలిజం... ప్రజల కోసమే పత్రికా రంగం అని చాటిన 50 ఏళ్ల అక్షర శిఖరం ఈనాడు పత్రిక. 1974లో విశాఖలో ప్రస్థానాన్ని ప్రారంభించి తెలుగు ప్రజల జీవన విధానంలో భాగమైన అద్భుత ఆవిష్కరణ ఈనాడు. సమాజాన్ని జాగృత పరచడానికి, ప్రజల గళం వినిపించడానికి ఆవిర్భవించి... దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతున్న ఈనాడు పత్రికకు స్వర్ణోత్సవ వేళ మనసారా శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

విలువలు, విశ్వసనీయత, ప్రజల తరపున పోరాటం, తలవంచని నైజం, నిత్య నూతనంతో అనునిత్యం ప్రజాహితంగా సాగుతున్న ఈనాడు దినపత్రిక తెలుగు జాతికి లభించిన ఆభరణం. పత్రిక అంటే వ్యాపారం కాదని, మీడియా అంటే సమాజహితం అని నమ్మి, ఆ సిద్ధాంతాన్ని 5 దశాబ్దాల పాటు ఆచరించింది కాబట్టే... నేడు ఈనాడు పత్రిక ఎవరూ అందుకోలేని స్థాయిని చేరుకుంది. కొన్ని లక్షల మందికి రోజువారీ దినచర్య ఈనాడు పఠనంతోనే ప్రారంభం అవుతుంది. వార్తల గురించి ఏ అంశంపై చర్చ వచ్చినా ఈనాడులో వచ్చిందా అని అడిగే పరిస్థితి మనం ఎప్పుడూ చూస్తాం. అదీ ఈనాడుకు ఉన్న విలువ, గౌరవం.

ఉన్నది ఉన్నట్టు చెప్పడంలో ఈనాడు ఎప్పుడూ నిష్పక్షగా పనిచేసింది. ప్రభుత్వం ఎవరిది అన్నది చూడదు... ప్రజల కష్టనష్టాలే చూస్తుంది. పలు సందర్భాల్లో మా ప్రభుత్వంలో తప్పులను ఈనాడు రాస్తే...వాటిని మేం సరిదిద్దుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. 1984నాటి ప్రజాస్వామ్య ఉద్యమంలో ఈనాడు పోషించిన పాత్ర నాకెప్పటికీ గుర్తుంటుంది. విశ్వసనీయత ఉన్న ఒక పత్రిక న్యాయం వైపు నిలబడి వాస్తవాలను ప్రజలకు వివరిస్తే ఎంతటి ప్రజా చైతన్యం వస్తుంది అనే దానికి నాటి ప్రజాస్వామ్య ఉద్యమం ఒక మచ్చుతునక.

ఈనాడు అనేది పూర్తిగా ప్రజల పత్రిక. ప్రజల కోసం పనిచేసే ప్రజాస్వామ్య కరదీపిక. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రజా చైతన్యం తేవడం, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో సామాన్యుడి అక్షర ఆయుధంగా పనిచేసిన ఈనాడు దినపత్రిక అర్ధ శతాబ్దపు ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న వేళ...అందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. తెలుగుజాతికి ఆస్తి లాంటి ఈనాడును అందించిన దివంగత రామోజీరావుకి నివాళులు అర్పిద్దాం. ఈనాడు వార్తా పత్రికను సమున్నతంగా తీర్చిదిద్దిన ఆయనను ఈ సందర్భంగా స్మరించుకుందాం. 10.08.1974 వ తేదీన పుట్టిన ఈనాడు పత్రిక తెలుగునేల కీర్తి.... దాని సృష్టికర్త రామోజీరావు ఎప్పటికీ స్ఫూర్తి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అంబేద్కర్ పేరు తీసి జగన్ పేరు పెడితే నోరు మెదపలేదేం?

- రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ దళిత నేతల నీచ రాజకీయం
- స్మృతివనంలో ఎవరో పేరు తొలగిస్తే నానా యాగీ చేస్తున్నారు
- ఆ ఘటనకు, ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదు
- దళితులను, గిరిజనులను మోసగించిన చరిత్ర వారిదే
- ఎమ్మెల్సీ ఎన్నికలపై జగన్ నీతులు.. దెయ్యాలు వేదాలు వల్లించడమే
- వాలంటీర్లను రెన్యువల్ చేయకుండా మోసగించడం సిగ్గుచేటు
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డి.ఎస్.బి.వి.స్వామి వ్యాఖ్యలు

ఒంగోలు (చైతన్యరథం): విజయవాడలో అంబేద్కర్ విగ్రహానికి ఉన్న జగన్ పేరును ఎవరో ఆగంతకులు తొలగిస్తే నానా యాగీ చేస్తున్న వైసీపీ నేతలు నాడు విదేశీ విద్యకు అంబేద్కర్ పేరు మార్చి జగన్ పేరు పెట్టుకుంటే ఎందుకు నోరుమెదపలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. శుక్రవారం ఒంగోలులో మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ స్మృతివనంలో విగ్రహానికి ఉన్న జగన్ పేరును అర్ధరాత్రి ఎవరో ఆగంతకులు తొలగిస్తే వైసీపీ నేతలు సిగ్గులేకుండా నానా యాగీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. అంబేద్కర్ విగ్రహంపై చిన్న గీత కూడా పడలేదని, కానీ అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేస్తున్నారంటూ తప్పుడు ప్రచారం చేయటం సిగ్గుచేటన్నారు. దీన్ని ప్రభుత్వానికి ఆపాదించటం సరికాదని, ఆ ఘటనకు ప్రభుత్వానికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వంపై బురద చల్లే పనులు మానుకోవాలని హితవు పలికారు.

### ఐదేళ్లు వైసీపీ దళిత మంత్రులు ఏం ఒరగబెట్టారు?

పేర్లు తొలగిచడం వంటి పనులు చేయాల్సిన అవసరం మాకు లేదని.. వైసీపీలో దళిత మంత్రులు ఐదేళ్లు అధికారంలో ఉండి ఎప్పుడూ జగన్ మెప్పు కోసం పాకులాడటం తప్ప దళితులకు చేసిందేంటి? నాడు సాంఘిక సంక్షేమశాఖ మంత్రిగా పనిచేసిన మేరుగ నాగార్జున, విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన ఆదిమూలపు సురేష్ ఏంఒరగబెట్టారు? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు అధ్వానంగా ఉన్నా విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోయారని మండిపడ్డారు. జాతి ప్రయోజనాలు పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాడే వారిని జాతిక్షమించదని హెచ్చరించారు.జగన్ ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేశారు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టారు. దళితులు, గిరిజనులను జగన్ దారుణంగా మోసంచేశారని విమర్శించారు.



ఎమ్మెల్సీ ఎన్నికలపై వ్యాఖ్యలు.. దెయ్యాలు వేదాలు వల్లించడమే

నాడు ఈవీఎంలు సూపర్ అన్న జగన్.. నేడు ఈవీఎంలు ట్యాంపరింగ్ అని అంటున్నారు. ఒంగోలులో కొన్ని స్థానాల్లో రీకౌంటింగ్ జరపాలని వైసీపీ నేతలు అంటున్నారు..ఏం చేసినా ప్రజలిచ్చిన తీర్పును ఎవరూమార్చలేరని హితవుపలికారు. నాడు సంఖ్యాబలం లేకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన జగన్...నేడు ఎమ్మెల్సీ ఎన్నికలగురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించటమేనని.. మాట తప్పడం మడప తిప్పడం జగన్‌కు అలవాటేనని వ్యాఖ్యానించారు. వాలంటీర్లు నా సైన్యం అన్న జగన్ 2023 ఆగస్టు నుంచి వారిని రెన్యువల్ చేయకుండా ద్రోహం చేశాడని,తాము వాలంటీర్లను రెన్యువల్ చేస్తామని తెలిపారు.

# ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

### కొత్త బస్సును ప్రారంభించిన మంత్రి ఫరూక్, ఎంపీ బైరెడ్డి శబరి



నంద్యాల (చైతన్యరథం): ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని, ప్రయాణికులు ఆర్‌టీసి బస్సుల్లో ప్రయాణం చేయాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు కోరారు. శుక్రవారం నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో నూతన బస్సును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి ఆర్టీసీ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... నంద్యాలకు నూతనంగా ఏర్పాటు చేసిన బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల జనాభా పెరగడం అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వం రావడంతో కొంతమంది ప్రజలు వారి గ్రామాలకు బస్సులు కావాలని అదేవిధంగా విద్యార్థినీ, విద్యార్థులు తమ ఊర్లకి బస్సులు కావాలని అడగడంతో ప్రభుత్వం నూతన బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వీలైనంత వరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ... ఆగస్టు 15 వ తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తున్నారని, ఇచ్చిన హామీని టీడీపీ ప్రభుత్వం అమలు చేయబోతోందన్నారు, నంద్యాల కు నూతన ఆర్టీసీ బస్సులను తెలుగుదేశం పార్టీ కేటాయించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు కోరిక మేరకే నూతన బస్సులను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభించడం జరిగిందని ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను తీర్చడంలో ముందుండే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిడిఓ రజియా సుల్తానా, అసిస్టెంట్ డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు, ఏఈ విజయకుమార్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, ఆర్టీసీ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం

# అప్పు చెల్లించకుండా పోలీసు అధికారి బెదిరిస్తున్నారు



- అక్రమ కేసుల నుంచి విముక్తి కల్పించండి
- 23వ రోజు మంత్రి లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాల వెల్లువ
- సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ

అమరావతి(చైతన్యరథం): ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తున్న విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్'కు విన్నపాలు వెల్లువెత్తుతూనే ఉన్నాయి. ఉండవల్లిలోని నివాసంలో 23వ రోజు శుక్రవారం నిర్వహించిన 'ప్రజాదర్బార్'కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరి వినతిని స్వీకరించిన మంత్రి..అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను శాఖలవారీగా విభజించి పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## వైసీపీ అండతో అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు

సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన సాకే కుల్లాయప్ప మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. గత వైసీపీ ప్రభుత్వ అండతో ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేసే ఎమ్ఎస్ రమణప్ప తనపై అక్రమ కేసులు నమోదు చేయించి వేధిస్తున్నారని ఫిర్యాదుచేశారు. అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని వాపోయారు. అతడి నుంచి ప్రాణ హాని ఉందని, విచారణ చేసి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని సెకండరీ హెల్త్ డైరెక్టరేట్‌లో పనిచేస్తున్న 203 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సిబ్బంది.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి కోరారు. ఏపీ సమగ్ర శిక్ష సొసైటీలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ విభాగంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యాభివృద్ధి కోసం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న 1350 మంది ఐఈఆర్పీలను విద్యాశాఖలో విలీనం చేసి క్రమబద్ధీకరించాలని ఏపీ భవితస్పెషల్ ఎడ్యుకేటర్ ఫెడరేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. తమ కుమారుడికి కొడిగెహళ్లి ఏపీఆర్ఎస్ పాఠశాలలో ఐదో తరగతి సీటు కల్పించాలని సత్యసాయి జిల్లా ఉప్పెడిపల్లికి చెందిన బి.వెంకటేష్ కోరారు. పుట్టుకతో దివ్యాంగుడినైన తాను డిగ్రీ వరకు చదివానని, ఉద్యోగం కల్పించాలని తూర్పు గోదావరి జిల్లా దేచర్లకు చెందిన వెలగాల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. పుట్టుకతో అంధుడినైన తనకు గత వైసీపీ ప్రభుత్వం దివ్యాంగ పెన్షన్ తొలగించిందని, తిరిగి పునరుద్ధరించాలని మాచర్లకు చెందిన ఎమ్.కొండలరావు కోరారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

## అప్పు చెల్లించకుండా పోలీసు అధికారి బెదిరిస్తున్నారు

తమ వద్ద 8 ఏళ్ల క్రితం రూ.5 లక్షల అప్పు తీసుకున్న పోలీసు అధికారి తిరిగి చెల్లించకుండా బెదిరిస్తున్నారని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం కర్నూతలకు చెందిన మిక్కిలి మరియమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. గతంలో అసెంబ్లీ చీఫ్ మార్షల్‌గా పనిచేసి, ప్రస్తుతం అనంతపురం ఏఎస్పీగా ఉన్న తియోఫిలాస్‌కు పొలం తాకట్టు పెట్టి అప్పు ఇచ్చాం. ఇంతవరకు చెల్లించలేదు. జగన్ రెడ్డి పేరు చెప్పి బెదిరిస్తున్నారు. ఈ విషయంపై 2022లో అప్పటి డీజీపీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. భర్త లేని తనకు పొలమే జీవనాధారం అని, విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోండి

బుర్రకథల ద్వారా ప్రజలను చైతన్యపరచిన తనకు కళాకారుల పెన్షన్ అందించి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం నవులూరుకు చెందిన షేక్ షంషున్నీసా విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు జీవనాధారం లేదని, విజయవాడ రైతు బజార్‌లో జీవనోపాధి కల్పించి ఆదుకోవాలని కుంచనపల్లికి చెందిన సాగి చంద్రశేఖర్‌రావు కోరారు. రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయానని,అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన పి.వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. అనారోగ్యానికి గురై తమ తల్లిదండ్రులు స్వర్గస్థులయ్యారని, తాము నలుగురం ఆడపిల్లలమని, ఏ ఆధారం లేని తమకు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని మంగళగిరి 20వ వార్డుకు చెందిన శ్రీదేవి, వెంకటలక్ష్మి, శిరీష, నాగప్రియ కోరారు. బ్లడ్ క్యాన్సర్‌తో చికిత్స పొందుతున్న తన 11ఏళ్ల కుమార్తెకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద వైద్య సాయం అందించాలని ఉండవల్లికి చెందిన మేకల ఆదినారాయణ విజ్ఞప్తి చేశారు. ఆయా విన్నపాలను పరిశీలించి పరిష్కరిస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.





















చైతన్యరథం

# గాల్లో.. మెడికల్ మేడలు!

- వైద్య విద్యకు వైసీపీ చేసింది శూన్యం
- ఐదేళ్ల అధికారంలో అంతా ఆర్భాటమే
- కళాశాలల నిర్మాణాలు గాలికొదిలేశారు
- ఎన్నికల ముందూ హడావుడి డ్రామాలు
- వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే నీలివార్తలు
- కూటమి సర్కారుపై వైసీపీ విష ప్రచారం
- ఓటమిని జీర్ణించుకోలేకపోతున్న జగన్‌రెడ్డి

అమరావతి (చైతన్య రథం): ప్రజలు ఛీకొట్టినా జగన్‌రెడ్డి విషప్రచారాలకు తెరపడటం లేదు. దిగ జారుడు రాజకీయాలు మానడం లేదు. రాష్ట్రంలో మెడి కల్ కాలేజీలపై అబద్ధాల సాక్షిలో నిత్యం దుష్ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందడం.. రాజకీయ దిగ జారుడు తనానికి పరాకాష్ఠ.గడిచిన ఐదేళ్లలో జగన్‌రెడ్డి నిర్లక్ష్యమే.. వైద్య విద్యకు శాపమైంది. కొత్త మెడికల్ కళాశాలలకు ప్రాణసంకటమైంది. రాష్ట్రానికి కొత్తగా 17మెడికల్ కాలేజీలు తెస్తున్నట్టు జబ్బలు చరుచుకున్న వైసీపీ-అధికారంలోవున్న ఐదేళ్లూ అరచేతిలో వైకుంఠం చూపించడం వినా.. చేసిందేమీ లేదు. అసమర్ధ జగన్ సర్కారుకు నిర్దుష్ట ప్రణాళిక లేకపోవడంతో - కొత్త మెడికల్ కళాశాలల నిర్మాణం కోమాలోనే కొట్టుమిట్టా డుతున్నాయి. ఐదేళ్లూ వైద్య విద్యకు ద్రోహం చేసిన జగన్ సర్కారు - ఇప్పుడు ఎన్డీయే సర్కారు వైద్య విద్యకి స్తోన్న ప్రాధాన్యతలపై విషంగక్కడం సిగ్గులేనితనం. ప్రజాక్షేత్రంలో జగన్ సర్కారుకు దారుణ పరాభవం ఎదురైనా.. బుద్ధిమాలినతనంతో ప్రజా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలే చేస్తున్నాడు. ప్రజా సమస్యలపై బాధ్యతాయుతంగా ప్రవర్తించాల్సిన తరుణంలోనూ.. ప్రజలెన్నుకున్న ప్రభుత్వంపై నిత్యం తప్పుడు కథనాలు ప్రచారంలోకి తెస్తూ అక్కసు వెళ్లగక్కుతున్నాడు.

రాష్ట్రంలో వైద్య విద్యకు ద్రోహం చేసిన జగను నిర్వాకాన్ని సరిదిద్దడానికి కృషిచేస్తున్న ఎన్డీయే సర్కారు పైనా -దుష్ప్రచారాలకు దిగడం ఓటమి తరువాతా వైద్య విద్యకు ద్రోహం చేయడమే. నిర్దుష్ట ప్రణాళికతో జగన్ సర్కారు ముందుకెళ్లివుంటే -ఈ ఏడాది 500 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చివుండేవి. గత సర్కారు తప్పిదాన్ని సరిదిద్ది మెకికల్ విద్యార్థుల ఆకాం క్షలు నెరవేర్చేందుకు సర్కారు సిద్ధం చేస్తోన్న ప్రణాళిక కూ గత పాలకుడు మోకాలడ్డడం క్షమించ రాని నేరం. రాష్ట్రంలో కొత్త మెడికల్ కళాశాలలను ప్రభుత్వ- ప్రయివేట్ భాస్వామ్యంలో నిర్వహించేందుకు గుజరాత్ విధానాన్ని అధ్యయనం చేయాలని రెండురోజుల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగిన మంత్రి మండలి నిర్ణయించడం తెలిసిందే. గత పాలకుడు చేసిన తప్పిదాన్ని సరిదిద్ది నిర్దుష్ట ప్రణాళికతో ముందు కెళ్లాలన్న మంత్రిమండలి నిర్ణయంపై.. ప్రజాదరణలేని గత పాలకుడు అవాకులు చెవాకులు ప్రచారంచేయడం దుర్మార్గం. మంత్రిమండలి నిర్ణయమే నేరమన్నట్టు జగన్మోహన్‌రెడ్డి విషపుత్రిక సాక్షిలో హడావుడి చేయడం.. ఆ పార్టీ అనుసరిస్తోన్న రాష్ట్ర వ్యతిరేక విధానాలకు నిలువుటద్దం. దేశంలోనే ఏపీని ది బెస్ట్‌గా నిలపాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులేస్తుండటం తెలిసిందే. అందులో భాగంగా - వైద్యవిద్యకు సంబంధించి పలురాష్ట్రాలు ఏయే విధానా లు అవలంభిస్తున్నారో అధ్యయనంచేసి,ఉప యుక్తమైన విధానం అమలుకు కార్యాచరణ సిద్ధం చేయడం తప్పెలా అవుతుందో జగన్‌రెడ్డే చెప్పాలి. ఇటీవల ప్రజా రాజధానిఅమరావతి నిర్మాణాలకు సంబంధించి మంత్రి నారాయణ బృందం నవీ ముంబై వెళ్లి అభివృద్ధికి అను సరించిన విధానాలనుపరిశీలించి వచ్చారు. జగన్‌రెడ్డి దృష్టిలో ఇదీ తప్పే కావొచ్చు? అమరావతి విధ్వంసా నికి పాల్పడిన జగన్‌రెడ్డే.. మళ్లీ కొత్త ప్రణాళికలపైనా ఏదోకరోజు విషం జిమ్మడానికి సిద్ధపడొచ్చు.



## జగన్ విషకౌగిలిలో మెడికల్ కళాశాలల విలవిల

గాల్లో మేడలుకట్టి.. సీట్ల భర్తీకి అనుమతులు కోరిన చిత్రమైన పరిస్థితి వైసీపీ ఏలుబడిలో సాధ్యమైంది. నిర్మాణాలు 40శాతం కూడా కాకుండానే.. బోధనా సిబ్బంది అందుబాటులో లేకుండానే.. విద్యార్థులకు వసతుల కల్పనపై దృష్టి పెట్టకుండానే-పాడేరు, మార్కా పురం, మదనపల్లి, ఆదోని, పులివెందుల మెడికల్ కళాశాలల్లో సీట్ల భర్తీకి అనుమతులు కోరిన వైసీపీ సర్కారును నేషనల్ మెడికల్ కమిషన్ ఛీ కొట్టింది. సీట్ల భర్తీకి అనుమతులు ఇవ్వలేమంటూ నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. నిజానికి 2023-24లో అనుమతి పొందిన విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, పిడుగు రాళ్ల, మచిలీపట్నం మెడికల్ కాలేజీల్లో ప్రమాణాలు కరవైనా.. అడ్మిషన్లకు అయిష్టంగానే అంగీకరించింది జాతీయ వైద్యమండలి. అదే ధైర్యంతో కనీస నిర్మాణా లు కూడా పూర్తికాని ఐదు మెడికల్ కళాశాలల్లో 2024 -25 విద్యా సంవత్సరానికి సంబంధించి సీట్ల భర్తీకి అనుమతి ఇవ్వాలంటూ జాతీయ వైద్యమండలిని కోరడంతో..చీవాట్లు తప్పలేదు. కేవలం ఎన్నికల కోసం డ్రామాలతో మెడికల్ స్టూడెంట్లను మభ్యపెట్టాలని చూసిన జగన్ బండారం అప్పుడే బయటపడింది. కనీసం 40శాతం పూర్తికాని కాలేజీ నిర్మాణాలు చూపిం చి.. సీట్ల భర్తీకి అనుమతికోరి.. భారీగా మెదకల్ సీట్లు అందుబాటులోకి తెస్తున్నట్టు కలరింగ్ ఇచ్చారు. 2024 -25 ప్రవేశాల నిర్వహణకు లెటర్ ఆఫ్ పర్మిషన్ ఇచ్చేందుకు ఎన్ఎంసి నిరాకరించడంతో వైసీపీ సర్కారు ఖంగుతింది. నిజానికి -నిర్దుష్ట ప్రణాళికతో వెళ్లివుంటే.. గత ఏడాది ఆగస్టులో ప్రతి కళాశాలలోనూ ఎంబీబీఎస్ 100 సీట్లు చొప్పున భర్తీకి అనుమతులు వచ్చివుండేవి. కాకపోతే.. ఎన్ఎంసి బృందాలు ఐదు కళాశాలల్లో తనిఖీలు చేసి బండారం బయటపెట్టింది. ఏమాత్రం భవన నిర్మాణాలు పూర్తికాకపోవడం, అన్నిచోట్లా బోధనా సిబ్బంది కొరత, లెక్చర్, లేబరేటరీ, టీచింగ్, హాస్టల్ బ్లాక్స్‌లాంటివేవీ పూర్తికాకపోవడాన్ని జాతీయ వైద్యమండలి గమనించింది. ఇదేమని ప్రశ్నించిన మండలికి.. అనుమతులు వచ్చేనాటికి అన్నీ పూర్తి చేస్తామంటూ పిచ్చి సమాధానం ఇచ్చేసి చేతులు దులుపుకుంది ప్రభుత్వం. కాని, భవన నిర్మాణాలకు పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగలేదు. కాంట్రాక్టర్లకు రూ.200 కోట్లకు పైగా బకాయిలు పెట్టడంతో వారు మధ్యలోనే నిర్మాణాలు వదిలి వెళ్లిపోయారు. పైగా బోధన, బోధనేతర సిబ్బందిపైనా సరైన ప్రణాళిక లేకపోవడం కూడా పెను శాపమైంది. తదుపరి పర్యువల్ తనిఖీల్లోనూ రాష్ట్ర అధికారుల నుంచి ఎన్ఎంసికి సంతృప్తికరమైన సమాధానం రాకపోవడంతో.. సీట్ల భర్తీకి అనుమతులు ఇవ్వలేమంటూ నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. ఈ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ పాలక మూకలు, విషపుత్రిక సాక్షి నీలి కథనాలకు తెగబడుతున్నాయి.

## వైద్య విద్యకు చుక్కాని.. ఎన్టీఆర్, చంద్రబాబు

అన్న ఎన్టీఆర్ రాష్ట్రంలోని వైద్య కళాశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే ఉద్దేశంతో 1986లో విజయవాడకు హెల్త్ యూనివర్సిటీ తెచ్చారు. అలాగే అమెరికా నుంచి ప్రముఖ వైద్యులు కాకర్ల సుబ్బారావును స్వదేశానికి రప్పించి హైదరాబాద్ నిమ్స్‌కు డైరెక్టను చేసి ఆస్పత్రిని తీర్చిదిద్దారు. ఎన్టీఆర్ ఆశయ సాధనను మరింత ముందుకు తీసుకెళ్తూ.. జిల్లాకో మెడికల్ కాలేజ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు చంద్రబాబు. ప్రభుత్వ ప్రైవేటు కలిపి 22 మెడికల్ కాలేజీలతోపాటు కేంద్రంతో మాట్లాడి మంగళగిరిలో ఎయిమ్స్, తిరుపతిలో బర్డ్ ఆస్పత్రి, టాటా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ తెచ్చిన ఘనత చంద్రన్నదే. 2015లో కేంద్రం నుంచి చంద్రబాబు ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను రాష్ట్రానికి తీసుకొచ్చి మంగళగిరిలో 197 ఎకరాల భూమి కేటాయించారు. చంద్రబాబు ముందుచూపుతో తీసుకొచ్చిన ఎయిమ్స్‌కు కృష్ణా, గుంటూరు జిల్లాలనుంచే కాకుండా రాష్ట్రం నలుమూలల నుంచీ రోగులువచ్చి వైద్యసేవ అందుకుంటున్నారు. పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్న అదే ఎయిమ్స్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించాడు జగన్‌రెడ్డి. చంద్రబాబు ప్రతిష్ఠను మసకబార్చే ప్రయత్నంలో ఎయిమ్స్‌కు నీటివసతి కల్పించకుండా నిర్లక్ష్యం చేశాడు. ఆస్పత్రి రహదారి నిర్మాణం పూర్తికాకుండా ఆటంకాలు సృష్టించాడు. రాష్ట్ర వైద్య రంగానికే శాపంగా పరిణమించిన జగన్‌ను ప్రజలు తరిమికొట్టినా.. ఎన్డీయే పాలనలో మెరుగుపడుతున్న పరిస్థితికి మోకాలడ్డడం క్షమించరాని నేరం, సహించరాని పాపం. ప్రజల చేతిలో చావుదెబ్బకు మరోసారి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాడు జగన్!

# నిధుల పక్కదారి

వైద్య విద్యను ఉద్ధరించామని గొప్పలు చెప్పుకునే ప్రక్రియలో -వైసీపీ సర్కారు చేయకూడని తప్పులు చేసింది. అవసరానికి మించి కాలేజీల నిర్మాణాలు చేపట్టి, నిర్మాణానికి రూ.9 వేల కోట్లు ఖర్చు చేయనున్నామంటూ ప్రకటనలు గుప్పించింది. కానీ, నిధుల కేటాయింపులో పూర్తిగా విఫలమవడంతో.. భవన నిర్మాణాలు ఆలస్యమయ్యాయి. 2023 డిసెంబర్ నాటికి అన్ని కాలేజీల నిర్మాణాలు పూర్తికావాలని పెట్టుకున్న లక్ష్యం.. దీంతో పక్కదారి పట్టింది. నిధుల జాప్యంతోపాటు కేంద్రమిచ్చిన నిధులనూ జగన్ సర్కారు వేరే అవసరాలకు మళ్లించడంతో.. కళాశాలల నిర్మాణాలు పూర్తికాలేదు. అదే సమయంలో ఎన్ఎంసీ ఎప్పటికప్పుడు మార్చిన నిబంధనలకు రీచవడంలోనూ వైసీపీ విఫలమవ్వడం.. మెడికల్ కాలేజీల అనుమతులకు ఇబ్బందిగా మారింది. రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కొత్త కాలేజీల నిర్మాణాలపై తీసుకోబోయే చర్యలపైనే మెడికల్ విద్యార్థుల భవిత ఆధారపడి ఉందన్నది కాదనలేని వాస్తవం.

## చంద్రబాబుపైనే ఆశలు

ప్రస్తుత లెక్కల ప్రకారం -రాష్ట్రంలో ఏటా 70 వేల విద్యార్థుల వరకూ నీట్ రాస్తున్నారు. అయితే, వీరిలో 10 శాతం మందికీ సీట్లు దొరకని పరిస్థితి. కారణం -రాష్ట్రంలో 7 వేల ఎంబీబీఎస్ సీట్లు కూడా అందుబాటులో లేకపోవడమే. పోటీ పెరిగినా.. తగ్గట్టుగా సీట్లు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులకు నిరాశే మిగులుతోంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కళాశాలల మిగిలిన పనులు పూర్తిచేసి కనీసం 50 ఎంబీబీఎస్ సీట్లకైనా అనుమతి పొందితే.. ఐదు కాలేజీల్లో కలిపి 250 ఎంబీబీఎస్ సీట్లు విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి. ఎన్డీయే సర్కారు ఇప్పటికే ఈ అంశంపై దృష్టిపెట్టినట్టు కనిపిస్తోంది.



నిర్మాణంలోవున్న మెడికల్ కాలేజీలు..



# దుర్మార్గాలను ప్రశ్నిస్తే తప్పుడు కేసులతో వేధించారు

- దివ్యాంగుడినైన తన పింఛన్, రేషన్‌కార్డు తీసేశారు
- డబ్బివ్వకుండా విడదల రజిని మరిది వేధిస్తున్నారు
- భూమి ఆక్రమించి చంపుతామని బెదిరిస్తున్నారు
- మంత్రి నిమ్మలకు వైసీపీ బాధిత కుటుంబాల గోడు
- టీడీపీ కేంద్ర కార్యాలయానికి బారులు తీరిన అర్జీదారులు



మంగళగిరి(చైతన్యరథం): నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో టీడీపీకి చెందిన తమ కుటుంబాన్ని వైసీపీ దుర్మార్గాలను ప్రశ్నించినందుకు తప్పుడు కేసులు పెట్టి వేధించారని.. తనకు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన వద్దే పవన్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదికలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముందు గోడు వెళ్లబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్సీ దువ్వరపు రామారావు, టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ప్రజల వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో బాధితులు సమస్యలు చెప్పుకునేందుకు తరలివచ్చారు. భూ కబ్జాలకు గురైన బాధితులు, వైసీపీ చేతిలో రాజకీయ కక్ష సాధింపులకు గురైన టీడీపీ కార్యకర్తలు తమ బాధలు చెప్పుకున్నారు.గత పాలకులు అక్రమ కేసులు బనాయించి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు.

### విడదల రజిని మరిది డబ్బు ఇవ్వకుండా వేధిస్తున్నారు

- పల్నాడు జిల్లా యడ్లపల్లికి చెందిన ధనరాజుపల్లి కోటయ్య మూడెకరాల భూమిని జగన్‌రెడ్డి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే విడదల రజిని మరిదైన గోపినాథ్ పేరున రూ.25 లక్షలకు కొన్నారని.. ఇంతవరకు డబ్బు ఇవ్వకుండా వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా పెద్దకాకాని మండలం నంబూరు గ్రామానికి చెందిన చెల్ల నాగదుర్గ కుటుంబం 2020లో షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధమైందని, నాలుగేళ్ల నుంచి గూడు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామని, భర్త అనారోగ్యంతో బాధపడుతున్నారని కన్నీరు మున్నీరైంది.

### భూమి ఆక్రమించి చంపుతామని బెదిరిస్తున్నారు

పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం రావులాపురం గ్రామంలో 40ఏళ్ల నుంచి సాగుచేసుకుంటున్న భూమిని అన్ సర్వే ల్యాండ్ అని చూపి వైసీపీ కార్యకర్తలు పొట్లపాటి హరిబాబు, కొత్తపల్లి మేసాబు, గంగదేవర వెంకటేశ్వర్లు ఆక్రమించి తమపై దాడి చేసి చంపటానికైనా వెనుకాడమని దౌర్జన్యం చేస్తున్నారని వారి నుంచి రక్షణ కల్పించాలని బాధితులు విజయనిర్మల, మేరీ వేడుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో తెలుగుదేశానికి చెందిన కొప్పు పేదేశ్వరరావు అనే దివ్యాంగుడిపై గత పాలకులు రాజకీయ కక్ష సాధింపుతో పింఛన్, తెల్ల రేషన్‌కార్డును రద్దు చేశారని ఫిర్యాదు చేశారు. అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపించారు. తప్పకుండా వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని నేతలు హామీ ఇచ్చారు.







# జగన్‌ను చూసి వైసీపీ నేతలే ఛీకొడుతున్నారు

- శవం కనబడితే వాలిపోవడం ఆయనకు అలవాటే
- కూటమి పాలన చూడలేకే ఏడుపులు,పెడబొబ్బలు
- సీఎం పదవికి కోర్టులో కేసు వేసినా ఆశ్చర్యం లేదు
- బాబాయి కేసులో ఫోన్ కాల్ డేటా ఇచ్చే దమ్ముందా?
- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి(చైతన్యరథం): జగన్‌రెడ్డి మాటలు ఆయన మానసిక పరిస్థితికి అద్దం పడుతున్నాయని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు దేవినేని ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు.శుక్రవారం గొల్లపూడిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేకే జగన్‌రెడ్డి ఏడుపులు, పెడబొబ్బలు పెడుతున్నాడని వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మాట్లాడే దైర్యం లేక తాడేపల్లి కొంపలో కూర్చుని మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ప్రతిపక్ష హోదా కావాలని, సీఎం సెక్యూరిటీ కావాలని కోర్టులో కేసులు వేసిన జగన్ రెడ్డి.. నేడు రేపో ముఖ్యమంత్రి పదవి కావాలని కేసులు వేసినా ఆశ్చర్య పడనవసరం లేదని ఎద్దేవా చేశారు. ఈ రాష్ట్రానికి జగన్ వద్దు అని 11 సీట్లు ఇచ్చినా సిగ్గు లేకుండా శవం ఎక్కడ కనపడ్డా వెళ్లి వాలిపోతూ పేలాలు ఏరుకుంటూ గగ్గోలు పెడుతుండటం చూసి ప్రజలు ఛీకొడుతున్నారని వ్యాఖ్యానించారు. 36 హత్యలు జరిగాయని శాంతి భద్రతలు లేవని అవినీతి రోత పత్రిక, సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేయించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పెద్దిరెడ్డి పాపాలకు సాక్ష్యాలు లేకుండా చేయాలని మదనపల్లి ఫైల్స్‌ను దహనం చేయించారని దుయ్యబట్టారు. జగన్ తీసుకున్న అహంకారపు మూర్ఖపు నిర్ణయాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలే అసహ్యించుకుంటూ జెండా పీకేస్తున్నారని అన్నారు. మీ బాబాయి హత్య కేసులో ఫోన్ కాల్ డేటా లిస్ట్ సీబీఐకి, కోర్టుకు ఇచ్చే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు.

# అర్జీలు తీసుకోవడమే కాదు... స్పాట్‌లోనే పరిష్కారం

- ప్రజల కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక
- టిడ్కో ఇళ్లపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి
- నిధుల దుర్వినియోగం కారకులను వదిలేదు లేదు
- టీడీఆర్ బాండ్లలో అవినీతిపై విచారణ నివేదిక వచ్చింది
- సీఎం నిర్ణయం మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం
- పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ
- నెల్లూరు కలెక్టరేట్‌లో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ



నెల్లూరు (చైతన్యరథం): ప్రజల కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా సమస్యల పరిష్కార వేదిక తీసుకువచ్చారని, అర్జీలు తీసుకోవడమే కాదని స్పాట్‌లోనే పరిష్కారం చూపుతున్నామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.నెల్లూరు కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి,కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణకాంత్, కమిషనర్ సూర్య తేజలతో కలిసి నారాయణ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పలువురు బాధితులు సమస్యను పరిష్కరించాలంటూ మొర పెట్టుకున్నారు. స్పందించిన మంత్రి కొన్ని అర్జీలను స్పాట్‌లోనే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మరి కొన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి విచారించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### సమస్యల పరిష్కారానికి చర్యలు

ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఈరోజు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారు 50 మంది వరకు అర్జీలు ప్రజలు అందచేశారని.. కొన్నింటిని స్పాట్‌లోనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. కొన్నింటిని కేబినెట్ స్థాయిలో పరిష్కరించాల్సి ఉందని, వాటిని కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కొన్ని రెవెన్యూ సమస్యలు,టౌన్ ప్లానింగ్‌శాఖలో మరికొన్ని సమస్యలు వచ్చాయని.. కమిషనర్ సూర్య తేజ స్పాట్‌లోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. పోలీసు డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఒక కేసు వచ్చిందని... దానిని కూడా ఎస్పీ బాధితులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని చెప్పారని వివరించారు. ఉదాహరణకు బుచ్చిరెడ్డిపాళెంలో ప్రభుత్వ పార్కు స్థలంలో ఓ వ్యక్తి ఇటుక బట్టీలు పెట్టుకున్నారని, అధికారులను వివరాలు సేకరించాలని ఆదేశించడం జరిగిందన్నారు.

### టీడీఆర్ బాండ్లపై విచారణ నివేదిక వచ్చింది

టిడ్కో ఇళ్లపై ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని.. వాటిని సందర్శించాలని మంత్రులకు ఆదేశాలు జారీ చేశారని వివరించారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం చేసిన వారిని ఎట్టి పరిస్థితిలో వదిలేదని లేదని తన దైన శైలిలో హెచ్చరించారు. తణుకులో టీడీఆర్ బాండ్లలో సుమారు రూ.700 కోట్లు దుర్వినియోగానికి పాల్పడ్డారని, విచారణ నివేదిక వచ్చిందని దానిని సీఎంకు పంపించడం జరిగిందని చెప్పారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో అవినీతిపై పూర్తిస్థాయిలో విచారించి న్యాయపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

చైతన్యరథం

# కేసులు, వేధింపులు, హత్యలకు మారుపేరు జగన్‌రెడ్డి

- రెంటు కుటుంబాల ఘర్షణను ప్రభుత్వానికి అంటగట్టాలని చూస్తున్నారు
- తప్పుడు రాతలు, ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు
- దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలేదు?
- సొంత బాబాయిని చంపిన హంతకుల పక్షాన ఎందుకు ఉన్నావు?
- జగన్ నీతులు చెబుతుంటే రావణాసురుడు రామాయణం చెబుతున్నట్టుంది
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): కక్షలు, తప్పుడు కేసులు, వేధింపులు, హత్యలకు మారు పేరు వైసీపీ అధినేత జగన్‌రెడ్డి అని నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు. శుక్రవారం మంగళగిరి టీడీపీ కేంద్రకార్యాలయంలో మీడియాతోమాట్లాడుతూ హింస, హత్యల గురించి జగన్‌రెడ్డి మాట్లాడుతుంటే రావణాసురుడు రామాయణం చెబుతున్నట్టుఉందంటూ ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల జగన్‌రెడ్డి పాలనలో ఎక్కడా ప్రజా పాలన కనిపించలేదని... జగన్‌రెడ్డి పాలన అనే కంటే 144సెక్షన్ పాలన అని చెప్పుకుంటే బాగుంటుందని వ్యాఖ్యానించారు.అప్పటి ప్రతిపక్ష నాయకుల ఇంటికి దినపత్రిక కంటే ముందుగా పోలీసులను పంపి హౌస్ అరెస్టు చేసిన సంగతి గుర్తులేదా అంటూ ప్రశ్నించారు. ఇటువంటి దుర్మార్గ, నియంకృత్వ పాలన నుంచి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల తరువాత ప్రజలకు విముక్తి కలిగిందని అన్నారు. కూటమి గెలుపును, ప్రజాతీర్పును ఓర్వలేక జగన్‌రెడ్డి తప్పుడు రాతలు,తప్పుడు ప్రచారంతో ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమె త్తారు.ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని ముంచేశారని, 2014లో రాష్ట్ర విభజన తరువాత కలిగిన నష్టం కంటే జగన్‌రెడ్డి గత ఐదేళ్ల పాలనే విధ్వంసం సృష్టించిందన్నారు.

### కుటుంబ కలహాలకు రాజకీయ రంగు

నంద్యాల జిల్లా సీతారామపురం గ్రామానికి చెందిన దళితులకు చెందిన ఎకరం 40 సెంట్ల భూమిని వైసీపీ నాయకుడు నారపరెడ్డి లీజుకు తీసుకుని సమయం పూర్తయినా కూడా డబ్బులు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతుంటే ఆ గ్రామ పెద్ద దళితులకు ఇవ్వాలని చెప్పిన పాపానికి నారపరెడ్డి, తన అనుచరులతో కలిసి ఆగస్టు 3న శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యులపై.వారి సోదరుల ఇంటిపై దాడులుచేసిన ఘటన రికార్డులలో ఉందన్నారు. కుటుంబ కలహాలు, తగదాల వల్ల సుబ్బారాయుడు మరణిస్తే దానికి కూడా రాజకీయ రంగు పులిమి టీడీపీకి అంటగట్టే విషప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వినుకొండ హత్యను సైతం టీడీపీ హత్యగానే ప్రచారం చేయించిన జగన్‌రెడ్డి అందులో విఫలం చెందారని, అందువల్లే నంద్యాల ఘటనపై మరో డ్రామాకు తెరలేపారని తెలిపారు.

### శవరాజకీయాలు చేయడంలో నేర్పరి జగన్

ఉనికి కాపాడుకునేందుకే దుష్ప్రచారాలు, శవ రాజకీయాలు చేయడంలో నేర్పరి జగన్ అని ఎద్దేవా చేశారు. జగన్‌రెడ్డి పదేపదే రెడ్‌బుక్‌ను కలవరిస్తున్నారని, ఆయన పాలనలో జరిగిన అవినీతి ఎక్కడ బయటపడుతుందో అనే భయంతో ఎక్కడ చూసినా.. ఏ రంగు చూసినా ఆయనకు ఎరుపు రంగు మాత్రమే కనిపిస్తున్నట్టుందని ఎద్దేవా చేశారు.

డాక్టర్ సుధాకర్‌ను అత్యంత దారుణంగా హత్య చేసినప్పుడు ఎందుకు పరామర్శించేందుకు వెళ్లలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. బాధ్యతలు స్వీకరించి 50 రోజుల సమయంలో ప్రజల మద్దతు పొందుతున్నామని, అందుకే జగన్‌రెడ్డి విష ప్రచారం చేస్తున్నారని తెలిపారు. జగన్‌రెడ్డి పాలనతో 14లక్షల కోట్ల అప్పుల భారంతోనే రాష్ట్రం పరిస్థితి ఉందని తెలిపారు. భావితరాలకు అస్తులే లేకుండా చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికి చెందుతుందన్నారు. సూపర్‌సిక్స్ అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, చంద్రబాబు అను భవం, పవన్ కల్యాణ్, మోదీ సహకారంతో రాష్ట్రాభివృద్ధి చెందుతుందని తెలిపారు.

## గ్రామాల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- పంచాయతీలకు నిర్వహణ నిధులు భారీగా పెంపు
- ఇప్పుడిస్తున్న రూ.100, రూ.250.. రూ.10 వేలు, రూ.25 వేలకు పెంపు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటన



అమరావతి(చైతన్యరథం): ప్రతీగ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, కార్యక్రమాల నిర్వహణకు పంచాయతీలకు నిధుల కొరత లేకుండా తమ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పంచాయతీల్లో ఆగస్టు 15న వేడుకల నిర్వహణకు ఇచ్చే మొత్తాన్ని గణనీయంగా పెంచుతున్నామన్నారు. ఇప్పటి వరకూ మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇచ్చేవారన్నారు. ఇప్పుడు ఆ మొత్తాలను రూ.10వేలు, రూ.25 వేలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. 2011 జనాభా ఆధారంగా 5 వేలులోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ.10వేలు, 5 వేలు పైబడి జనాభాఉన్న పంచాయతీలకు రూ.25 వేలు అందిస్తారు. ఈ మొత్తంతో స్వాతంత్ర్య దినోత్సవం రోజున కార్యక్రమాలు నిర్వహించాలి.జనవరి 26న గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు ఇదే విధంగా రూ.10వేలు, రూ.25 వేలు చొప్పున నిధులు అందిస్తారని పవన్ కళ్యాణ్ తెలిపారు.

పవన్ కళ్యాణ్‌ను ఇటీవల పలువురు సర్పంచులు కలిసిన సందర్భంలో- స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే నిర్వహణ కూడా కష్టంగా ఉందని వాపోయారు. జెండా పండుగను ఘనంగా చేసేందుకు కూడా తగినన్ని నిధులు ఉండటం లేదని తెలిపారు. ఇందుకు సంబంధించి పంచాయతీలకు ఎంత మొత్తాలు ఇస్తున్నదీ తెలియచేయాలని సంబంధిత శాఖల అధికారులను పవన్ కళ్యాణ్ ఆరా తీయటంతో గత 34 ఏళ్లుగా రూ. వంద, రూ.250 చొప్పునే అందిస్తున్నట్లు తెలిపారు.ఆ స్వల్ప మొత్తాలతో కార్యక్రమాల నిర్వహణ సాధ్యంకాదనీ, ఈ వేడుకలను పంచాయతీ సర్పంచులు, సిబ్బంది ఘనంగా చేపట్టాలంటే తగిన మొత్తం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ మేరకు రూ.10వేలు, రూ.25 వేలు ఇవ్వాలని నిర్ణయించారు.

పంచాయతీల ఆధ్వర్యంలో ఆగస్టు 15, జనవరి 26నాటి కార్యక్రమాలు ఏ విధంగా చేయాలో కూడా మార్గదర్శకాలు నిర్దేశించారు. జాతీయ వేడుకలైన స్వాతంత్ర్య దినోత్సవం,గణతంత్ర దినోత్సవాలవిశిష్టత ఉట్టిపడేలా కార్యక్రమాల నిర్వహణ ఉండాలి. పంచాయతీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు ఆగస్టు 15 విశిష్టత, రాజ్యాంగ విలువ, స్థానిక సంస్థల పాలన లాంటి అంశాలపై వ్యాస రచన, క్విజ్, డిబేట్ లాంటి పోటీలు నిర్వహించాలి. ఆటల పోటీలు నిర్వహించాలి. ఈ పోటీల నిర్వహణలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులను భాగస్వాములను చేయాలి. బహుమతులు అందించాలి. పంచాయతీ పరిధిలోని స్వతంత్ర సమరయోధులు, రక్షణ రంగం నుంచి వచ్చినవారిని, పారిశుధ్య కార్మికులను సత్కరించాలి. పాఠశాలలు, అంగన్వాడీల్లోని పిల్లలకు మిఠాయిలు / చాక్లెట్లు అందించాలి. పారిశుధ్యంపై మహాత్మా గాంధీజీ చెప్పిన మాటలతో ప్రమాణం చేయించాలి.

## సీఎం చంద్రబాబుపై పారిశ్రామికవేత్తల్లో నమ్మకం

- రాష్ట్రంలో పెట్టుబడులకు ఆసక్తి
- ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి
- మంత్రి టీజీ భరత్ వెల్లడి



కర్నూలు(చైతన్యరథం): ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ చెప్పారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్‌ను పరిశీలించారు. అంతకుముందు ఎయిర్‌పోర్టు సమీపంలో టిడిపి ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు ఇండస్ట్రియల్ జోన్‌కు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. కొందరు దుండగులు శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని ఆయన ఖండించారు. ఆ తర్వాత ఇండస్ట్రియల్ జోన్‌కు వెళ్లి అధికారులతో మాట్లాడారు. నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఐఐసీ అధికారులతో చర్చించారు. అనంతరం జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి ఫ్యాక్టరీ యాజమాన్యం, ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీకి సంబంధించిన వివరాలను మంత్రి టి.జి భరత్, ఎమ్మెల్యే చరితారెడ్డికి ఫ్యాక్టరీ యాజమాన్యం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

అనంతరం మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు సీఎం అవ్వడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిశ్రమలు మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు.తమ టిడిపి ప్రభుత్వం అభివృద్ధే మంత్రంగా ముందుకు వెళుతోందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్న జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం.. మళ్లీ టిడిపి ప్రభుత్వం రావడంతో ఇప్పుడున్న ఫ్యాక్టరీని మరింత విస్తరించేందుకు ముందుకొస్తోందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వ సహకారం లేకపోవడంతో జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణం నెమ్మదిగా సాగిందన్నారు. ప్రభుత్వం తరుపున ఫ్యాక్టరీకి అందించాల్సిన విద్యుత్, వాటర్, రైల్వే సైడింగ్స్ ఏదీ గత ప్రభుత్వం చేయలేదన్నారు.పారిశ్రామికవేత్తలందరితో చర్చలు జరుపుతున్నామని.. వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వారందరూ ఆసక్తిగా ఉన్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీ నుండి వెళ్లిపోయిన ఓ పరిశ్రమ చెన్నైలో రూ.3 వేల కోట్లతో ప్లాంటును ఇప్పుడు నడుపుతుందని తెలిపారు. మళ్లీ మన రాష్ట్రానికి రావడానికి వాళ్లు ఆసక్తిగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1800 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ గ్రీన్ జోన్‌లో ఉందని, ఓర్వకల్లు రెడ్ జోన్‌లో ఉండటంతో ఎలాంటి పరిశ్రమలైనా ఇక్కడ ఏర్పాటు చేయొచ్చన్నారు. ఇలాంటి చోట మౌలిక సదుపాయాలు బాగా కల్పిస్తే ఓర్వకల్లులో పరిశ్రమలు భారీగా ఏర్పాటయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకే బెస్ట్ కన్సల్టెన్సీతో మాట్లాడి ఇండస్ట్రియల్ జోన్లో సమస్యలేమైనా ఉంటే గుర్తించి సరిచేసుకుంటామన్నారు. జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ యాజమాన్యం సమస్యలను పరిష్కరిస్తామన్నారు.



తమ ప్రభుత్వం మరో రెండు దశాబ్దాల పాటు కొనసాగు తుందని.. పారిశ్రామికవేత్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఏపీని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతామన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్లో పెట్టుబడులు ఊహించిన దానికంటే ఎక్కువగానే వస్తాయన్నారు. ఇక్కడ నీరు, విద్యుత్, రోడ్డు, రైల్వే లైన్ ఇతర సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభమవుతాయన్నారు.

అనంతరం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, ఇక్కడ అనేక పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా ఈ గ్రామాలలోని యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ ఎండి కొయాంక, కర్నూల్ ఆర్డీవో శేషిరెడ్డి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం మారుతి ప్రసాద్, ఓర్వకల్లు తహసిల్దార్ వెంకటరమణ, ఇండస్ట్రియల్ ఏఈ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనే మంత్రులు వీరే

అమరావతి: రాష్ట్ర, జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య వేడుకల నిర్వహణపై ఏపీ సాధారణ పరిపాలనశాఖ ప్రొటోకాల్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రస్థాయిలో నిర్వహించే వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపింది. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో 15వ తేదీ ఉదయం 9 గంటలకు సీఎం జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, జిల్లా స్థాయిలో మంత్రులు పతాకావిష్కరణ చేస్తారని తెలిపింది. ఈ మేరకు వేడుకల్లో పాల్గొనే మంత్రులు వివరాలను వెల్లడించింది. కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జాతీయ జెండాను ఎగురవేస్తారని, అల్లూరి సీతారామ రాజు జిల్లాలో కలెక్టర్ దినేశ్‌కుమార్ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపింది.

### జిల్లాల్లో పాల్గొనే మంత్రుల వివరాలు...

శ్రీకాకుళం - కింజరాపు అచ్చెన్నాయుడు
విజయనగరం - కొండపల్లి శ్రీనివాస్
పార్వతీపురం మన్యం - గుమ్మిడి సంధ్యారాణి
విశాఖపట్నం - అనగాని సత్యప్రసాద్
అనకాపల్లి - వంగలపూడి అనిత
తూర్పుగోదావరి - కందుల దుర్గేష్
డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ- వాసంశెట్టి సుభాష్
పశ్చిమగోదావరి - నిమ్మల రామానాయుడు
ఏలూరు - కొలుసు పార్థసారథి
కృష్ణా - కొల్లు రవీంద్ర
గుంటూరు - నారా లోకేష్
పల్నాడు - నాదెండ్ల మనోహర్
బాపట్ల - గొట్టిపాటి రవికుమార్
ప్రకాశం -డోలా బాలవీరాంజనేయస్వామి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు- పి నారాయణ
చిత్తూరు - సత్యకుమార్
కడప - ఎస్ఎండీ ఫరూక్
అన్నమయ్య - మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
తిరుపతి - ఆనం రామనారాయణ రెడ్డి
నంద్యాల - బీసీ జనార్దన్ రెడ్డి
కర్నూలు - టీజీ భరత్
అనంతపురం - పయ్యావుల కేశవ్
శ్రీసత్యసాయి - ఎస్ సవిత

## వైసీపీకి మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల గుడ్ బై

ఏలూరు: వైసీపీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఆ పార్టీకి చెందిన పలువురు నేతలు రాజీనామా బాట పడుతున్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు రాజీనామా చేసిన 48 గంటల్లో మరో మాజీ ఎమ్మెల్యే పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఏలూరు జిల్లాకు చెందిన మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (ఆళ్ల నాని) శుక్రవారం వైసీపీకి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్ష పదవితో పాటు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పార్టీ అధినేత వైఎస్ జగన్‌కు రాజీనామా లేఖను పంపించారు.

జగన్ మంత్రివర్గంలో ఆళ్ల నాని వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా పనిచేశారు. అయితే, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య చేతిలో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు ఏకంగా పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు.

## వక్ఫ్ సవరణ చట్టం బిల్లుపై జేపీసీ

**తెలుగు రాష్ట్రాల ఎంపీలు నలుగురికి చోటు**

ఢిల్లీ: వక్ఫ్ సవరణ చట్టం బిల్లుపై 21 మంది లోక్‌సభ, 10 మంది రాజ్యసభ ఎంపీలతో సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని నియమించారు. ఇందులో తెలుగు రాష్ట్రాల ఎంపీలు నలుగురికి అవకాశం లభించింది. ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ(హైదరాబాద్), భాజపా ఎంపీ డీకే అరుణ (మహబూబ్ నగర్), టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు (నరసరావుపేట), వైకాపా ఎంపీ విజయసాయిరెడ్డి(రాజ్యసభ) సభ్యులుగా ఉంటారు. వక్ఫ్ చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా రూపొందించిన సవరణ బిల్లుపై కేంద్ర ప్రభుత్వం కాస్త వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై విపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు పంపించనున్నట్లు కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు.

# రవాణాశాఖలో సమూల ప్రక్షాళన

**- ఆర్టీసీ బస్సుల్లో త్వరలోనే మహిళలకు ఉచిత ప్రయాణం**

**- మంత్రి మండిపల్లి వెల్లడి**



అమరావతి: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామని ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. రవాణాశాఖను సమూలంగా ప్రక్షాళిస్తామన్నారు. ఆర్టీసీ, రవాణా శాఖలపై ఉన్నతాధికారులతో శుక్రవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గత ఐదేళ్ల జగన్ పాలనలో ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యమైందని మండిపడ్డారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎంతో చర్చిస్తామన్నారు. ఆర్టీసీలో కాలం చెల్లిన బస్సులను తొలగించి కొత్తవి తీసుకొస్తామని చెప్పారు. ఆర్టీసీలో 7 వేల మంది సిబ్బంది కొరత ఉందని., భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుటుందని తెలిపారు. వైసీపీ పాలనలో ఆర్టీసీలో తీసుకున్న వివాదాస్పద నిర్ణయాల వల్ల 2019-24 మధ్య ఆర్టీసీ నిర్వీర్యమైపోయిందని విమర్శించారు. ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు, ఇతర సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అమరావతి బ్రాండ్ ఏసీ బస్సులకు పూర్వవైభవం తీసుకువస్తామని ఉద్ఘాటించారు. ఆర్టీసీ బస్సులు , బస్టాండ్లలో పరిశుభ్రతను పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ ఉద్యోగుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కారుణ్య నియామకాల్లో జాప్యాన్ని నివారించి వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసీ, రవాణా శాఖలపై ఈనెల 12న మరోసారి సీఎం సమీక్షిస్తారన్న ఆయన.. మహిళలకు ఉచిత ప్రయాణం అమలుపై సీఎం చర్చిస్తారని చెప్పారు.

రవాణా శాఖ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. రవాణా శాఖలో కొందరు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రవాణా శాఖలో కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని సీరియస్ అయ్యారు. గత ఐదేళ్లలో కోట్లాది రూపాయల విలువ చేసే చౌకబియ్యం కాకినాడ పోర్టుకు అక్రమంగా తరలి వెళ్లిందని ఆరోపించారు. అక్రమంగా వెళ్తున్న వాహనాలను ఎందుకు నిలువరించలేకపోయారని ఆర్టీఏ అధికారులను ప్రశ్నించారు. గతంలో రాష్ట్రంలో అక్రమంగా ఇసుక, ఖనిజాలు తరలిస్తున్న వాహనాలపై కేసులు నమోదు చేయకపోవడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా రేషన్ బియ్యం, ఇసుక, ఇతర ఖనిజ సంపద తరలించే వాహనాలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీలో ఒకే నెంబర్‌తో పలు వాహనాలు తిరుగుతున్నాయని వాటిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. నిరంతరం తనిఖీలు చేసి అక్రమ రవాణా చేస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్టీఏ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రవాణా శాఖను సమూలంగా ప్రక్షాళిస్తామని స్పష్టం చేశారు. అక్రమార్కుల పనిపట్టి ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

# ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో పవన్ సమావేశం

**- రాష్ట్రంలో షోర్ ప్రాజెక్టు అమలుపై చర్చ**

**- సానుకూలంగా స్పందించిన ప్రతినిధులు**



వెలగపూడి(చైతన్యరథం): ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ వెలగపూడి సచివాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు, సీనియర్ పర్యావరణ శాస్త్రవేత్తలు అవనీష్‌కాంత్, పి.సిద్ధార్థలతో శుక్రవారం సమావేశమయ్యారు. రాష్ట్రంలో సముద్ర వనరుల సమర్థ వినియోగం, బ్లూ ఎకానమీ (షోర్) ప్రాజెక్ట్ అమలు అంశంపై చర్చించారు. ఇప్పటికే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఈ ప్రాజెక్ట్ అమలుకు వరల్డ్ బ్యాంక్ అందిస్తున్న ఆర్థిక, సాంకేతిక సహకారాన్ని బ్యాంకు ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరించారు. అదే తరహాలో ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రంలో కూడా అమలు చేసేందుకు అను కూలాంశాలను ఆయన వారికి వివరించి వరల్డ్ బ్యాంకు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ సంస్థ డైరెక్టర్ ఎంవి.రమణమూర్తి, శాస్త్రవేత్త అల్లూరి సత్యకిరణ్‌రాజు, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి పాల్గొన్నారు.

# సీఐడీ ఆదనపు ఎస్పీకి చుక్కెదురు

## ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నో

**- రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు**

అమరావతి: ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజును కస్టడీలో చిత్రహింసలు పెట్టిన కేసులో అప్పటి సీఐడీ అదనపు ఎస్పీ విజయ్ పాల్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. రఘురామ ఫిర్యాదుతో గుంటూరులోని నగరంపాలెం పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ కోసం విజయపాల్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఉన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ చేపట్టింది. రఘురామకు సీఐడీ కస్టడీలో గాయాలైనట్లు గతంలో సుప్రీం కోర్టు అభిప్రాయపడిందని. సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. విజయా పాల్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోరారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకొని ముందస్తు బెయిల్ ఇవ్వడానికి ఉన్నత న్యాయస్థానం నిరాకరిందింది. మరోవైపు పిటిషనర్ తరఫున జీవీఎస్ కిశోర్ కుమార్ వాదనలు వినిపించారు. నిబంధనల ప్రకారమే రఘురామ కృష్ణరాజును విచారించామని.. కస్టోడియల్ టార్చర్ జరగలేదన్నారు. పిటిషనర్‌ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని.. ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టును కోరారు. ఈ వాదనను హై కోర్టు తిరస్కరించింది. అప్పట్లో ఎంపీగా ఉన్న తనపై 2021 మేలో రాజద్రోహం కేసు నమోదు చేసి సీఐడీ అధికారులు రాత్రంతా కస్టడీలో నిర్బంధించి హతమార్చేందుకు యత్నించారని రఘురామకృష్ణరాజు ఇటీవల గుంటూరులోని నగరంపాలెం పోలీసులకు



పిర్యాదు చేశారు. దీంతో మాజీ సీఎం జగన్, అప్పటి సీఐడీ విభాగాధిపతి పీవీ సునీల్ కుమార్, అప్పటి నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ అదనపు ఎస్పీ విజయ్ పాల్, తదితరులపై కేసు నమోదు చేశారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**మేడా రామకృష్ణకు కలెక్టర్ సన్మానం**

గుంటూరు(చైతన్యరథం): నగరంలోని రెవెన్యూ కల్యాణ మండపం శుక్రవారం గుంటూరు జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా నాజ్ సెంటర్‌లోని గిరిజన నాయకుల విగ్రహాలకు కలెక్టర్ నాగలక్ష్మి, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, గుంటూరు 2ఎమ్మెల్యే గల్లా మాధవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, గిరిజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగు గిరిజన సేన నాయకుడు మేడా రామకృష్ణను కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్యే గల్లా మాధవి చేతులమీదగా మెమొంటో అందజేసి సన్మానించారు.



చైతన్యరథం





## గిరిజనంతో
# సీఎం మమేకం!

విజయవాడలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు గిరిజనులతో ఆత్మీయంగా కలిసిపోయి గడిపారు. ఆదివాసీలు పండించిన ఉత్పత్తులు, తయారు చేసిన కళాకృతులను పరిశీలించారు. అరకు కాఫీని ఆస్వాదించారు. స్వాతంత్రోద్యమంలో ఆదివాసీల పాత్ర, చరిత్రను తెలియజేసేలా రూపొందించిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. గిరిజన మహిళలతో కలిసి థింసా నృత్యంలో పాల్గొన్నారు. అడవి తల్లికి ఆదివాసీ చీర సమర్పించారు.



















# రాష్ట్రంలో మొదలైన ప్రజా పరిపాలన

- టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



# మల్లవరం విద్యా కమిటీ చైర్మన్‌లను అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



# పొదలకూరు సి.హెచ్.సీలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు ఎమ్మెల్యే సోమిరెడ్డి ధన్యవాదాలు



# ఏకలవ్యుని కాంశ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం

- ఆదివాసీల సమస్యలకు పరిష్కరిస్తాం
- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



# తాడేపల్లిగూడెంలో వైభవంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు



# అక్రమాల బారి నుంచి ప్రజల్ని కాపాడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

చిలకలూరిపేట మున్సిపల్ అధికారులతో ప్రత్తిపాటి పుల్లారావు సమీక్ష



## ప్రజల ఆరోగ్య సంరక్షణకు బి.పి.హెచ్.యులు ఉపకరిస్తాయి

**నూతన భవన నిర్మాణానికి యార్లగడ్డ శ్రీకారం**



[illegible]

# ప్రాజెక్టులు కట్టమంటే.. పేర్లు మార్చారు

- ఐదేళ్లలో జగన్ రెడ్డి చేసింది ఇదే. పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్
- పేరూరు లిఫ్ట్ ఇరిగేషన్‌కు పరిటాల రవీంద్ర పేరు పునరుద్ధరణ
- ప్రభుత్వ తాజా నిర్ణయంపై పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ హర్షం



[illegible]

## మంగళగిరి గణపతి నగర్‌లో నూతన టీడీపీ కార్యాలయం ప్రారంభం

- వార్డులో పార్టీ ఆఫీస్ ఏర్పాటు చేయడం ఎంతో ఆనందకరం: నందం అబద్ధయ్య



[illegible]

## ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించిన వర్మ

**నష్టపోయిన ప్రతిరైతును ఆదుకుంటాం**



[illegible]

## శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ప్రారంభం

- పేదల హర్షం



[illegible]

# స్ట్రామ్ వాటర్ నిధులతో నగరాభివృద్ధి

- అధిక నిధుల కోసం సీఎం చంద్రబాబు కృషి
- 4వ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

[illegible]



[illegible]

## వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రకు వెళ్లినట్లుంది జగన్ తీరు

- ఐదేళ్ల పాపాలకు ప్రాయశ్చిత్తంగా ఇప్పుడు జనంలోకి వస్తున్న జగన్
- నాడు సొంత ఎమ్మెల్యేలనే పట్టించుకోని వ్యక్తి... నేడు పరామర్శల పేరుతో శవరాజకీయాలు
- వైసీపీపై మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): [illegible]

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నగర రోడ్లు

*పలు కాలనీల్లో సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి*



గుంటూరు (చైతన్యరథం): [illegible]

## రాష్ట్రంలో సాగునీటి సంఘాల వ్యవస్థను పునరుద్ధరించాలి

*సాగునీటి యాజమాన్యంలో రైతులకు భాగస్వామ్యం చేయాలి : ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు*

మంగళగిరి (చైతన్యరథం): [illegible]



[illegible]

## వైసీపీకి భారీ షాక్ టీడీపీలో చేరిన 30 కుటుంబాలు



[illegible]


అహంకారి
జగన్‌కు బుద్ధి చెప్పిన దళితులు
విజయవాడ
అంబేద్కర్ విగ్రహం దగ్గర,
అంబేద్కర్ గారికి కంటే
పెద్దదిగా తన పేరు...
జీర్ణించుకోలేని దళితులు
జగన్ పేరు పీకి,
అంబేద్కర్ గౌరవం
పెంచారు